




# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 315 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 21 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :315 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 21 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## రాజకీయాలు మా ఇంట్లోకి రావు...

# ఆఫీసులో పర్సనల్ మ్యాటర్స్ రావు

- ఇండియా టుడే పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న నారా లోకేశ్
- ఆసక్తికర విషయాలు పంచుకున్న మంత్రి
- ఐదేళ్లు కుటుంబ వ్యాపారంలో పనిచేసిన తర్వాతే రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ 'ఇండియా టుడే' పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర అంశాలు పంచుకున్నారు., ఇంట్లో, ఆఫీస్‌లో తన తండ్రి చంద్రబాబును ఎలా పిలుస్తారనే విషయంపై స్పందించారు. "కింద ఫ్లోర్‌లో ఉంటే ఆయన నా బాస్. పై ఫ్లోర్‌లో ఉంటే ఆయన నా నాన్న. రాజకీయాలు ఇంట్లోకి రావు, ఆఫీస్‌లోకి పర్సనల్ మేటర్స్ రావు. అవి మేము గీసుకున్న కచ్చితమైన హద్దులు. ఇంట్లో ఉన్నప్పుడు ఆయనను నాన్నా అని పిలుస్తాను. తన కెరీర్ లో తల్లి నారా భువనేశ్వరి పాత్రను కూడా ప్రస్తావించారు. "మా అమ్మ నా పట్ల చాలా బాధ్యతాయుతంగా వ్యవహరించింది. నా ఎదుగుదల కోసం అన్ని రకాలుగా త్యాగం చేసింది. నా చదువు, కెరీర్ మరియు ఇతర అంశాల్లో నాకు మార్గదర్శనం చేసింది" అని వివరించారు. ఇక తమ కుటుంబ వ్యాపారంలో ఐదు సంవత్సరాలు పనిచేసిన తర్వాతే తాను రాజకీయాల్లోకి వచ్చానని లోకేశ్ చెప్పారు. అప్పటినుంచి ఫుల్ టైమ్ రాజకీయవేత్తగా కొనసాగుతున్నానని తెలిపారు.





**చంద్రబాబు అరెస్టయినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నా**

అసెంబ్లీ ఎన్నికలకు ముందుకు చంద్రబాబును అరెస్టుచేసి రాజమండ్రి జైల్లో పెట్టినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఓ టీవీ ఛానెల్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీరెప్పుడైనా కన్నీళ్లు పెట్టుకున్నారా? అని రిపోర్టర్ ప్రశ్నించగా.. చంద్రబాబు అరెస్టయిన రోజు కన్నీళ్లు వచ్చేశాయి. రాజమండ్రి జైల్లో చూసి గుండె తరుక్కుపోయింది అని లోకేశ్ వివరించారు.

## రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు

- భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు
- కమ్చట్కా ద్వీపకల్పానికి సునామీ హెచ్చరికలు జారీ
- ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారుల సూచన



**పెన్ పవర్ డెస్క్:**రష్యాలో భారీ భూకంపం సంభవించింది. రష్యా తీరంలో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెట్రోపవ్‌లావ్‌స్కీ-కామ్చాట్కా

వివరాలు 2లో..

## ఏపీ లిక్కర్ స్కాం: మిథున్ రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్

- ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం
- మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసిన సిట్
- నిన్న కోర్టులో హాజరు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు నిన్న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయన ఏ4 నిందితుడిగా ఉన్నారు. దాదాపు 7 గంటల విచారణ అనంతరం శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో విజయవాడలోని సిట్ కార్యాలయంలో మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఆయనను విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు మిథున్‌రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించింది. కోర్టులో మిథున్ రెడ్డి తరఫున న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించగా,

వివరాలు 2లో..

## అంబటి రాంబాబుకు పోలీసుల నోటీసులు



- అంబటికి నోటీసులు ఇచ్చిన సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు
- జగన్ రెంటపాళ్ల పర్యటన సమయంలో నిబంధనలు ఉల్లంఘించారని అంబటిపై కేసు
- నేడు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్న పోలీసులు

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బిగ్ షాక్ తగిలింది. సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్

వివరాలు 2లో..

## కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి...

# ఇప్పుడు కక్షసాధింపు అంటారా?

- ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తు
- వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్
- కక్ష సాధింపు చర్య అంటూ వైసీపీ నేతల ఆగ్రహం
- జగన్ పై మండిపడిన మంత్రి అనగాని



**పెన్ పవర్ డెస్క్:**మద్యం కుంభకోణంలో భారీ దోపిడీకి పాల్పడ్డారంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి, ఇప్పుడు అరెస్ట్ చేస్తే కక్ష

వివరాలు 2లో..

## అంబర్ పేట మహాకాళి ఆలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**పెన్ పవర్ డెస్క్:**అంబర్‌పేటలోని శ్రీ మహా కాళి ఆలయంలో జరుగుతున్న బోనాల జాతర సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవం శాంతియుతంగా, భక్తిభావంతో జరగాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి ఆయన ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తో పాటు దేవస్థాన సేవా సమితి సభ్యులు కూడా పాల్గొన్నారు. కిషన్ రెడ్డి ఇవాళ మల్లేపల్లి కట్ట మైసమ్మ ఆలయం, కాచిగూడ నింబోలి అడ్డ మహంకాళి ఆలయం, హిమాయత్ నగర్ విఠలవాడి ముత్యాలమ్మ మహంకాళి ఆలయం,




వివరాలు 2లో..

## భారత్ మరో కీలక ఘనత... మలేరియా నివారణకు స్వదేశీ వ్యాక్సిన్

- భారతీయ పరిశోధన సంస్థల కీలక ముందడుగు
- అడ్‌ఫాల్సివాక్స్' పేరిట స్వదేశీ మలేరియా వ్యాక్సిన్ అభివృద్ధి
- సంప్రదాయ వ్యాక్సిన్ లతో పోల్చితే విస్తృత రక్షణ




**పెన్ పవర్ డెస్క్:**భారత్ మలేరియా నిర్మూలన దిశగా కీలక ముందడుగు వేసింది. భారత వైద్య పరిశోధన మండలి (ICMR), భువనేశ్వర్‌లోని రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ (RMRCBB), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ (NIMR) మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ (DBT-NII) సంయుక్తంగా 'అడ్‌ఫాల్సివాక్స్' అనే స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ వ్యాక్సిన్‌ను మలేరియాకు కారణమయ్యే అత్యంత ప్రమాదకరమైన ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ పరాన్నజీవి యొక్క రెండు కీలక దశలను లక్ష్యంగా చేసుకుని రూపొందించారు. ప్రీ-క్లినికల్ పరీక్షల్లో ఈ వ్యాక్సిన్ అద్భుతమైన ఫలితాలను చూపింది. ఇది ప్లాస్మోడియం ఒకే దశను లక్ష్యంగా చేసుకునే సాంప్రదాయ వ్యాక్సిన్‌లతో పోలిస్తే విస్తృత రక్షణను అందిస్తుందని, రోగనిరోధక వ్యవస్థ నుంచి మలేరియా పరాన్నజీవి తప్పించుకునే అవకాశం

వివరాలు 2లో..

## అవసరమైతే ముద్రగడను జగన్ ఎయిర్ లిఫ్ట్ చేయమన్నారు

- అస్వస్థతకు గురైన వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం
- కాకినాడ మెడికేర్ ఆసుపత్రిలో చికిత్స
- పరామర్శించిన కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి
- ముద్రగడ తనయుడితో జగన్ ఫోన్ లో మాట్లాడారని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ నేత, కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం అస్వస్థతకు గురికావడం తెలిసిందే. ప్రస్తుతం ఆయన కాకినాడ మెడికేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో, కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి కాకినాడ వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముద్రగడను పరామర్శించారు. ఆసుపత్రిలో ఉంటూ తండ్రి బాగోగులు చూసుకుంటున్న

వివరాలు 2లో..

## నేటీ నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

- జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు సమావేశాలు
- మొత్తం 21 సెషన్ల పాటు సమావేశాలు
- పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్న ఎన్డీయే సర్కారు



**పెన్ పవర్ డెస్క్:**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 21 (సోమవారం) నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎనిమిది కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. మొత్తం 21 సెషన్లు జరగనుండగా, ఆగస్టు 12 నుంచి 18 వరకు రక్షాబంధన్ మరియు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విరామం ఉంటుంది.

వివరాలు 2లో..

## విదేశీ మీడియాపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆగ్రహం

- జూన్ 12న అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం
- పాశ్చాత్యదేశాల మీడియాలో ఇష్టం వచ్చినట్లు కథనాలు ఇస్తున్నారన్న రామ్మోహన్ నాయుడు
- తుది నివేదిక వచ్చేవరకు ఓపిక పట్టాలని హితవు



**పెన్ పవర్ డెస్క్:**ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదంపై దర్యాప్తు గురించి పాశ్చాత్య దేశాల మీడియా వివాదాస్పద, ఊహాగానాలతో కూడిన కవరేజీని ఇస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కింజరాపు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై తుది నివేదిక వెలువడే వరకు ఎటువంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఘోర ప్రమాదంలో 260 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనపై భారత విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) నిర్వహిస్తున్న దర్యాప్తులో బ్లాక్ బాక్స్

వివరాలు 2లో..

## జగన్ తో క్లోజ్ గా ఉంటున్నాడనే మిథున్ ను జైలుకు పంపారు



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు నిన్న తన కుమారుడు, ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం పట్ల వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు. జగన్ తో సన్నిహితంగా ఉంటున్నాడనే మిథున్ రెడ్డిపై తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ కలిసి రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. "జిల్లాలో మా కుటుంబానికి ఉన్న పట్టు చూసి చంద్రబాబు తట్టుకోలేక ఇలా విద్వేషం

వివరాలు 2లో..

- ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్
- తీవ్రస్థాయిలో స్పందించిన పెద్దిరెడ్డి
- చంద్రబాబు ఫలితం అనుభవిస్తాడని హెచ్చరిక

## ఎడిటర్ వ్యూ

# జైలు పిలుస్తోంది.

**వరసబెట్టి జగన్ కోటరీ ఖాళీ అవుతుందా? కటకటాల వెనక్కు తప్పదా?**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అంత్యంత సన్నిహితులుగా ఉన్నవారంతా జైలు ఊచలు లెక్కపెట్టేందుకు సిద్ధంగా ఉండాల్సిందే. గత ఐదేళ్లలో జగన్ కు అనుకూలంగా ఉన్న అనేక మందిని ఇప్పటికే జైలుకు పంపారు. మద్యం స్కామ్ కేసులో ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసిన మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి తో పాటు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు తాజాగా మిథున్ రెడ్డి కూడా అరెస్ట్ అయ్యారు. అంటే జగన్ కు అత్యంత సన్నిహితంగా వ్యవహరించిన వారు ఇదే కేసులో జైలులో ఉన్నట్లయింది. జగన్ కు అత్యంత ఆప్తులుగా గత ఐదేళ్లలో వ్యవహరించిన వారందరూ వరసగా జైలుకు వెళుతున్నారు.

**అటవీ భూముల కేసు...**

కేవలం మద్యం కేసు మాత్రమే కాదు.. అనేక కేసులు వరసగా వైసీపీ నేతలను చుట్టుముట్టేటట్లు కనిపిస్తున్నాయి. తర్వాత మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ శాఖ భూములను కబ్జా చేశారన్న ఆరోపణలపై అరెస్ట్ చేసే అవకాశాలను కొట్టిపారేయలేం. ఎందుకంటే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరూ తొలి నుంచి వైరంతో ఉన్నవాళ్లే. కళాశాలలో చదివే నాటి నుంచి వీరి మధ్య వైరం ఉందంటారు. అదే వైరం రాజకీయాల్లోనూ కొనసాగుతూ వచ్చింది. ఇక మద్యం స్కామ్ కేసులో కాకుంటే మరొక కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఇప్పటికే పలు కేసులు ఆయనపై నమోదయ్యాయి.

**ఐదేళ్ల కాలంలో...**

మరొకవైపు గత ఐదేళ్ల కాలంలో సకల శాఖ మంత్రిగా వ్యవహరించారని తెలుగుదేశం పార్టీ ఆరోపించిన సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా కేసులు వదిలిపెట్టవన్నది వాస్తవం. ఆయనపై కూడా కేసులు నమోదు చేయడమే కాకుండా కటకటాలు లెక్కపెట్టిస్తారన్న టాక్ బలంగా వినపడుతుంది. ఐదేళ్ల పాటు తమ పార్టీ కార్యకర్తలు, నేతలపై అక్రమ కేసులు బనాయించడంలోనూ, పోలీసు అధికారులకు డైరెక్షన్ ఇవ్వడంలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయి. సోషల్ మీడియాలోనూ ఆయన అరెస్ట్ ఎప్పుడంటూ ప్రశ్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తారన్న ప్రచారం అయితే ఊపందుకుంది. ఈ ఏడాదిలోనే ఈ కేసులన్నీ పూర్తిచేసి కీలమైన నేతలను అరెస్ట్ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

# రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు

- మొదటి పేజీ తరువాయి
నగరానికి 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతకుముందు దాదాపు గంట వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది. వీటిలో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. దీంతో కమ్చట్కా ద్వీపకల్పానికి పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, ఆస్తినష్టం, ప్రాణనష్టం గురించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా అధికారులు సూచించారు.

## కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి...

# ఇప్పుడు కక్షసాధింపు అంటారా?

- మొదటి పేజీ తరువాయి
సాధింపు చర్యలంటారా? అని మండిపడ్డారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా వేల కోట్ల రూపాయలను దోచుకున్న వారిని సిట్ అధికారులు విచారణ చేస్తూ నిందితులను ఒక్కొక్కరినీ అరెస్టు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కుంభకోణంలో ప్రజలకు, విచారణ అధికారులకు సమాధానం చెప్పకుండా... కక్షసాధింపు అనడం సరికాదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అనగాని వైసీపీ అధినేత జగన్‌పైనా విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు హత్యలు, దాడులు, అక్రమ కేసులతో అరాచక పాలన సాగించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. మద్యం కుంభకోణంలో నిందితుల ఆస్తుల జప్తుకు విజయవాడ కోర్టు ఇటీవల అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, రూ.32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేసేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయని, ఆగస్టు 1లోపు నిందితులకు నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని మంత్రి వెల్లడించారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోందని, నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని ఆయన స్పష్టం చేశారు.

## భారత్ మరో కీలక ఘనత...

# మలేరియా నివారణకు స్వదేశీ వ్యాక్సిన్

- మొదటి పేజీ తరువాయి
తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. దీర్ఘకాల రోగనిరోధక శక్తిని అందిస్తుందని, ఈ వ్యాక్సిన్ సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద 9 నెలలకు పైగా స్థిరంగా ఉంటుందని పరీక్షలు సూచిస్తున్నాయి. ఈ వ్యాక్సిన్‌ను లాక్టోకాకస్ లాక్టిస్ బ్యాక్టీరియా ఉపయోగించి తయారు చేశారు, ఇది వ్యక్తులను రక్షించడమే కాకుండా మలేరియా వ్యాప్తిని కూడా తగ్గిస్తుంది. ఐసీఎంఆర్ ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని పరిశ్రమలకు, తయారీదారులకు నాన్-ఎక్స్‌క్లూజివ్ ఒప్పందాల ద్వారా లైసెన్స్ చేయాలని యోచిస్తోంది. దీని ద్వారా విస్తృత ప్రజారోగ్య ప్రయోజనాలను సాధించడం లక్ష్యంగా ఉంది.

'మేక్ ఇన్ ఇండియా' ఉద్దేశాన్ని నెరవేర్చే ఈ స్వదేశీ వ్యాక్సిన్, మలేరియా నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ పరిశోధన, అభివృద్ధి దశలో ఉంది మరియు ఇంకా వాణిజ్య లేదా క్లినికల్ ఉపయోగం కోసం అందుబాటులో లేదు

## అవసరమైతే ముద్రగడను జగన్

# ఎయిర్ లిఫ్ట్ చేయమన్నారు

- మొదటి పేజీ తరువాయి
ముద్రగడ కుమారుడు గిరితో మాట్లాడారు. ఆయనకు ధైర్యం చెప్పారు. అనంతరం చిర్ల జగ్గిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ముద్రగడ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉందని వెల్లడించారు. జగన్... ముద్రగడ కుమారుడు గిరితో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారని వివరించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా, మెరుగైన వైద్యం కోసం ఎక్కడికైనా సరే ఎయిర్ లిఫ్ట్ చేయడానికి సిద్ధంగా ఉండాలని జగన్ ఆదేశించారని జగ్గిరెడ్డి పేర్కొన్నారు.

## జగన్ తో క్లోజ్ గా ఉంటున్నాడనే మిథున్ ను జైలుకు పంపారు

- మొదటి పేజీ తరువాయి
ప్రదర్శిస్తున్నారు. చంద్రబాబు తప్పక ఫలితం అనుభవిస్తారు. ఇలాంటి నియంతలు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారు. గతంలోనూ, ఎయిర్ పోర్ట్ మేనేజర్ ను కొట్టాడని మిథున్ పై కేసు పెట్టారు. ఆ తర్వాత అది తప్పుడు కేసు అని తేలింది. మదనపల్లె ఫైల్స్ అన్నారు... అది ఏమీ తేల్చలేకపోయారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములు ఆక్రమించాం అన్నారు... ఇప్పుడు లిక్కర్ స్కాంలో పాత్ర ఉందంటూ అరెస్ట్ చేశారు. ఇందులోనూ మిథున్ కడిగిన ముత్యంలా బయటికి వస్తాడు. మిథున్ తప్పుచేయలేదు కాబట్టి బయపడాల్సిన పనిలేదు" అని అన్నారు.

## విదేశీ మీడియాపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి
డేటాను విజయవంతంగా డీకోడ్ చేసినందుకు మంత్రి నాయుడు ఏఏఐబీని ప్రశంసించారు. "గతంలో బ్లాక్ బాక్స్ దెబ్బతిన్న సందర్భాల్లో డేటాను పొందేందుకు విదేశాలకు పంపేవారు. కానీ ఈసారి ఏఏఐబీ భారతదేశంలోనే దీన్ని సాధించడం గొప్ప విజయం" అని ఆయన అన్నారు. ప్రాథమిక నివేదిక కూడా సిద్ధమైందని, అయితే తుది నివేదిక వచ్చే వరకు ఎటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల మీడియా, ముఖ్యంగా వాల్ స్ట్రీట్ జర్నల్ మరియు రాయిటర్స్ వంటి సంస్థలు, పైలట్లపై నిందలు వేస్తూ, ఆధారాలు లేని కథనాలను ప్రచురిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. "ఏఏఐబీ అందరినీ, ముఖ్యంగా విదేశీ మీడియా సంస్థలను, వాటి స్వప్రయోజనాల కోసం ఇలాంటి కథనాలు ప్రచురించకుండా ఉండాలని కోరింది" అని ఆయన చెప్పారు. అమెరికా జాతీయ రవాణా భద్రతా మండలి (ఎన్టీఎస్బీ) చైర్‌పర్సన్ జెన్నిఫర్ హోమెండీ కూడా ఈ కథనాలను అకాల, ఊహాగానాలతో కూడినవిగా విమర్శించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని,

ఎన్టీఎస్బీ భారత దర్యాప్తు సంస్థకు సహకరిస్తుందని ఆమె తెలిపారు. ఏఏఐబీ జూలై 17న జారీ చేసిన ఒక ప్రకటనలో, కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు ధృవీకరించని కవరేజీని ఇస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాను ఓపికగా ఉండాలని, తుది నివేదిక కోసం వేచి ఉండాలని కోరారు. "అందరూ జాగ్రత్తగా ఉండాలి. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఊహాగానాలు చేయడం సరికాదు" అని ఆయన అన్నారు.

# నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

- మొదటి పేజీ తరువాయి
ఈ వర్షాకాల సమావేశాల్లో... ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లుల్లో జాతీయ క్రీడా పాలన బిల్లు, భూ-సంపద స్థలాలు, భూపరిరక్షణ మరియు నిర్వహణ బిల్లు, గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ బిల్లు, జాతీయ యాంటీ-డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు, జన్ విశ్వాస్ (సవరణ) బిల్లు, భారతీయ నిర్వహణ సంస్థల (సవరణ) బిల్లు, మరియు పన్ను చట్టాల (సవరణ) బిల్లు ఉన్నాయి.

అలాగే, ఆదాయపు పన్ను బిల్లు 2025ని కూడా ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లును ఫిబ్రవరిలో సెలెక్ట్ కమిటీకి పంపించారు. బుధవారం ఈ కమిటీ తన నివేదికను స్వీకరించింది. దీనిని సోమవారం లోక్‌సభలో దీనిని సమర్పించే అవకాశం ఉంది. ఇంకా, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించడానికి మరియు రాష్ట్ర డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌ను ఆమోదించడానికి పార్లమెంట్ అనుమతిని కోరనుంది. గోవా రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య సర్దుబాటు బిల్లు 2024, వ్యాపార నౌకాయాన బిల్లు 2024, మరియు భారతీయ ఓడరేవుల బిల్లు 2025 వంటి బిల్లులు కూడా లోక్‌సభలో ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమావేశాల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరియు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్‌తో సహా ప్రతిపక్షాల మధ్య వాడీవేడిగా సాగనుంది. బీహార్‌లో ఎన్నికల జాబితాల వివాదం, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ విరమణకు మధ్యవర్తిత్వం చేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వాదనలు ఈ సమావేశాల్లో చర్చనీయాంశాలుగా ఉండనున్నాయి.

## అంబర్ పేట మహాకాళి ఆలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- మొదటి పేజీ తరువాయి
మల్లేపల్లి ఎల్లమ్మ గుడి, కార్వాన్ లోని దర్బార్ మైసమ్మ తల్లి ఆలయం, మెహిదీపట్నం కనకదుర్గ ఆలయాలను సందర్శించారు. షేక్ పేట, ఇంద్రా నగర్, రహమత్ నగర్, యూసుఫ్ గూడ, బేగంపేట, చిలకలగూడ, బుద్ద నగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. బోనాల జాతర హైదరాబాద్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఒకటిగా భావిస్తారు, ఇది భక్తులను ఆకర్షిస్తూ సాంప్రదాయ వైభవంతో జరుగుతోంది.

## ఏపీ లిక్కర్ స్కాం: మిథున్ రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్

- మొదటి పేజీ తరువాయి
సిట్ తరఫున కోటేశ్వరరావు వాదనలు వినిపించారు. తాము కస్టడీకి కోరుతున్నం దున మిథున్ రెడ్డిని గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ కు పంపాలని సిట్ కోరగా, మిథున్ రెడ్డి ఓ ఎంపీ అని, ఆయనకు వై కేటగిరీ భద్రత ఉందని, ఆయనకు నెల్లూరు జిల్లా జైలులో ప్రత్యేక బ్యారక్ కేటాయించాలని న్యాయవాది నాగార్జునరెడ్డి కోరారు. పైగా మిథున్ రెడ్డి పార్లమెంటులో ప్యానెల్ స్పీకర్ గా చేశారని, ఆయన అరెస్ట్ పై లోక్ సభ స్పీకర్ కు సమాచారం ఇవ్వాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించింది. మద్యం కుంభకోణం కేసులో మిథున్‌రెడ్డి ప్రధాన కుట్రదారుల్లో ఒకరని, లిక్కర్ పాలసీ రూపకల్పన, డొల్ల కంపెనీలకు ముడుపుల సరఫరా వంటి అంశాల్లో కీలక పాత్ర పోషించారని సిట్ ఆరోపిస్తోంది. ఈ కేసులో ఇప్పటివరకు 12 మందిని అరెస్ట్ చేసిన సిట్, మిథున్‌రెడ్డితో సహా మొత్తం 40 మంది ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు తెలిపింది. ఈ కుంభకోణం వల్ల రాష్ట్ర ఖజానాకు సుమారు 3,200 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా. మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై వైసీపీ నాయకులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఈ కేసును సృష్టించారని, వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయితే, సిట్ మాత్రం ఈ కేసులో గట్టి ఆధారాలు సేకరించినట్లు పేర్కొంది.

## అంబటి రాంబాబుకు పోలీసుల నోటీసులు

- మొదటి పేజీ తరువాయి
జగన్ గత నెల 18న పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సమయంలో అంబటి రాంబాబు నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే ఈ నెల 21న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో తెలిపారు. ఇక, గతంలో కూడా సత్తెనపల్లి పట్టణ పీఎస్‌లో అంబటిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా సత్తెనపల్లి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు ఫైల్ అయింది. ఈ కేసులో మాజీ మంత్రి విడదల రజనీతో పాటు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో సహా జిల్లా నేతలు ఉన్నారు. ఇలా మొత్తం 118 మందిపై పోలీసులు కేసులు నమోదు చేయగా.. ఇప్పటికే పలువురిని విచారించారు.

## జగన్ మద్యం మాఫియా రాష్ట్రంలో కోటి పేద కుటుంబాలను నాశనం చేసింది: మాణికం ఠాగూర్



వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మద్యం మాఫియా ఆంధ్రప్రదేశ్‌లో ఒక కోటి పేద కుటుంబాలను నాశనం చేసిందని కాంగ్రెస్ పార్టీ ఏపీ వ్యవహారాల ఇంఛార్జి మాణికం ఠాగూర్ ఆరోపించారు. ఏపీ లిక్కర్ స్కామ్‌పై ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా సుదీర్ఘ పోస్టు పెట్టారు. విశ్వసనీయ మద్యం బ్రాండ్ల స్థానంలో తక్కువ గ్రేడ్, హానికరమైనవి వచ్చాయని, నాసిరకం మద్యంతో రూ. 3,200 కోట్లు కొల్లగొట్టారని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. "విశ్వసనీయ మద్యం బ్రాండ్ల స్థానంలో తక్కువ గ్రేడ్, హానికరమైనవి వచ్చాయి. నాసిరకం మద్యంతో రూ. 3,200 కోట్లు కొల్లగొట్టారు. మిథున్ రెడ్డి కేవలం బంటు. నిజమైన సూత్రధారులు మిస్టర్ అండ్ మిసెస్ జగన్. ఇది యాదృచ్ఛికంగా జరిగిన స్కామ్ కాదు. ఇది జగన్ శాస్త్రీయ అవినీతి ద్వారా బాగా ప్రణాళిక చేయబడిన, టాప్-డౌన్ ఆపరేషన్. నకిలీ సంస్థలు సృష్టించబడ్డాయి. దోపిడీని చట్టబద్ధం చేయడానికి పాలసీ తిరిగి వ్రాయబడింది.

2020%-%2024 మధ్య కనీసం రూ. 3,200 కోట్లు మళ్లించబడ్డాయని సిట్ నివేదికలు చెబుతున్నాయి. ఇందులో ఒక భాగం 2024 ఎన్నికల ప్రచారంలోకి పంపిణీ అయింది. నగదు, మద్యం ఉచిత వస్తువులుగా నియోజకవర్గాలలో పంపిణీ చేయబడ్డాయి. ఓటు కొనుగోలు, బూత్ నిర్వహణ కోసం ఉపయోగించబడింది" అని మాణికం ఠాగూర్ తన పోస్టులో రాసుకొచ్చారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా


# గ్రేటర్ విశాఖ కమిషనర్లే అవినీతిపరులైతే ఎలా..?

- పనోరమ హిల్స్ లో వ్యవహారంలో 4గురు కమిషనర్లే కీలక సూత్రధారులు!
- రూ.64 కోట్లకు బదులు రూ.26 కోట్లు వివెల్టి టాక్స్ ప్రతిపాదించిన కమిషనర్ కేతన్ గార్గ్!
- రూ.38 కోట్ల ఆదాయాన్ని గండి కొట్టిన రెవెన్యూ అధికారులు!
- రెవెన్యూ ఉద్యోగులతో కుమ్మక్కై రూ.కోట్లలో వసూళ్లు చేశారనే ఆరోపణలు!
- వివెల్టి టాక్స్ లేకుండా హౌస్ టాక్స్ విధించిన ఉద్యోగులపై చర్యలేవి?
- లోకాయుక్త, గ్రీవెన్స్ లో ఫిర్యాదులను బుట్ట దాఖలు చేసిన కమిషనర్!
- అవినీతి ఉద్యోగులకు కమిషనర్ కొమ్ముకాస్తున్నారనే విమర్శలు!

**విశాఖపట్నం, పెన్ పవర్, జులై 20 :**

**తిలాపాపం తలాపిడికెడు అన్నట్లుగా ఉంది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు, అధికారులు, సిబ్బంది పనితీరు. మునిసిపల్ వివెల్టి టాక్స్ కేటాయింపులో గ్రేటర్ కమిషనర్, అధికారులు, సిబ్బందితో కుమ్మక్కై వివెల్టి టాక్స్ వ్యవహారంలో ఆడింది ఆట.. పాడింది పాటగా సాగుతుంది. మున్సిపల్ శాఖలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వ్యవహరిస్తున్న తీరు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అందుకు నిదర్శనం మున్సిపల్ పరిధిలోని ఖాళీ స్థలాలకు(వివెల్టి) లేకున్నా, ఇంటి పన్నులు కేటాయిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శించిన ఘటన బట్టబయలు అయింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కి 2008 నుంచి ఎప్పటిదాకా చాలామంది కమిషనర్లు పనిచేసే బదిలీ అయ్యారు. అందులో ప్రత్యేకంగా రాజబాబు, సంపత్ కుమార్, సాయికాంత్ వర్మ, ప్రస్తుతం విశాఖ కమీషనర్గా వచ్చిన కేతన్ గార్గ్ కూడా మునిసిపల్ ఆదాయాన్ని గండి కొడతారని, అక్రమ, అవినీతి అంశాలకు సహకరిస్తారని గ్లోబల్ ఎంట్రాపోలీస్ ఏసియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు న్యాయం చేస్తూ.. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కి కోట్ల రూపాయల్లో గండి కొట్టిన తీరుబట్టి తెలుస్తుంది.**

ఎండాడ విలేజ్ సర్వేనెంబర్ 1/పి, మరియు మధురవాడ విలేజ్ సర్వేనెం.386/పి, 80 ఎకరాల విస్తీర్ణం గల స్థలాన్ని 2008లో ఉడా దగ్గర్నుంచి కొనుగోలు చేసిన, డాక్యుమెంట్ నెం.1025/2008ను జిపిఐ చేసి, టౌన్షిప్ నిర్మాణం కోసం డాక్యుమెంట్ నెం.1716/2008తో మరల జిపిఏ చేసుకున్నాడు. అలాగే సర్వే నెం.1/పిలో 62 ఎకరాల 70 సెంట్లు భూమిలో నిర్మాణాలు చేపట్టేందుకు ఉడా ప్లాన్ ఇచ్చింది. పర్మినెంట్ నెం. ఆర్ సి/195ఏ/05/పిఎల్ జి/ఎల్ 5, తేదీ 7-9-2015లో ఇంటి అనుమతులు తీసుకున్నాడు. 62 ఎకరాల 70 సెంట్లు భూమిలో 45 ఎకరాల్లో పనోరమ టవర్స్ మూడున్నర ఎకరాలు, పనోరమ విల్లాస్ 38 ఎకరాల్లోనూ కన్స్ట్రక్షన్ చెయ్యగా మిగిలిన నాలుగున్నర ఎకరాల్లో సెలబ్రిటీస్ టవర్స్ నిర్మించడానికి 20015లో ప్లాన్ తీసుకున్నాడు. జీవీఎంసీలు ఎవరైనా ఏ భవనానికైనా ఇంటి నిర్మాణం కోసం ప్లాన్కి వెళ్లే ముందు రెవెన్యూ విభాగం వివెల్టి టాక్స్ (కాళీ జాగాకు) పన్ను వెయ్యాలి. బిల్డింగ్ పూర్తయినాక దానికి కూడా టాక్స్ వెయ్యాలి. కానీ గ్లోబల్ ఎంట్రాపోలీస్ ఏసియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పనోరమ పేరుతో



Owner details

| Mobile Number (without +91) | Owner Name | Gender | Email Address | Guardian Relation | Guardian |
|---|---|---|---|---|---|
| 9912134456 | M/S GLOBAL ENTROPOLIS ASIA PRIVATE LTD | OTHERS | N/A | Other | REP BY RAMANA REDDY |

Vacant Land Details

| Survey Number | Patta Number | Vacant Land Area(in Sq.Mtrs) | Current Market Value | Registered Document Value | Effective Date | Vacant Land Plot Area | Layout Approval Authority | Layout Permit Number | Layout Permit D |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 386/P ,1 | 1025/2008 | 387200 | 13,552,000,000 | 16,262,400,000 | 01/04/2022 | Newly Developing Area | UDA | R195A/05/PLG/L5 | 07/09/2 |

Details of surrounding Boundaries of the property

| North | East | West | South |
|---|---|---|---|
| SU.NO 336&100 FEET WIDE ROAD | LAND BELONGS TO CBR | VUDA LAND | VUDA LAND |

Tax Details

| | Property Tax | Education Tax | Library Cess | Unauthorized Penalty | Total Tax | Total Tax Due |
|---|---|---|---|---|---|---|
| Current 1st Half | Rs.40,656,000 | Rs.0 | Rs.3,252,480 | Rs.0 | Rs.43,908,480 | Rs.43,908,480 |
| Current 2nd Half | Rs.40,656,000 | Rs.0 | Rs.3,252,480 | Rs.0 | Rs.43,908,480 | Rs.43,908,480 |
| Arrears | | | | | Rs.263,450,880 | Rs.263,450,880 |

Document Enclosed Details


| SNO | Document Type | File |
|---|---|---|
| 1 | Building Permission Copy | MV Panorama Hills.jpeg |
| 2 | Attested Copies Of Property Documents | EC Global Services.pdf |
| 4 | Notarized Affidavit Cum Indemnity Bond On Rs.100 Stamp Paper | 1025_2008_Main_Doc.pdf |
| 5 | Photo Of Assessment | VUDA_PLAN.pdf |
| 6 | Copy Of Death Certificate/ Succession Certificate/ Legal Heir Certificate | VUDA_PLAN.pdf |
| 7 | Third Party Verification Copy | DocScanner 13 Feb 2025 11- |

నిర్మిస్తున్న 45 ఎకరాల్లో కట్టిన బిల్డింగ్లన్నిటికీ వివెల్టి టాక్స్ లు వెయ్యకుండా ఇంటి పన్ను లేసి చేతులు అధికారులు దులుపుకున్నారు. దీనివలన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కి 64 కోట్లకు ఆదాయం గండి పడింది. దీనిపై రెడ్డి వెంకట్రావు అనే వ్యక్తి స్పందనలో ఆర్.సి. నెం.413/2023/ఏ1/జోన్ 2, మధురవాడ ఫిర్యాదు చెయ్యగా.. స్పందన ఫిర్యాదికిచ్చిన సమాధానములో పైన ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించడమైనదని, వాళ్ల ఆదేశాల మేరకు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. 2016 నుంచి ఇప్పటివరకు సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. గ్లోబల్ ఎంట్రాపోలీస్ ఏసియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.6.81 లక్షల ఫీజులు ఉడాకి చెల్లించామన్నారు. అందులో వివెల్టి టాక్స్ ఎంత కట్టారో.. ఉడాకు రాసిన లెటర్ ఆర్.సి.నెం.989/ 2023/జీవీఎంసీ/రెవెన్యూ/జోన్ 2/05/ఏ1, తేదీ 30-10- 2023లో ఉడాకి రెడ్డి వెంకట్రావు ఆర్టిఏ ద్వారా ఉడాకి వివెల్టి టాక్స్ ఎంత చెల్లించారని అడగగా దానికి 21-8-24లో ఆర్సీ నెం.11026/106/2024/ఎల్ 5లో ఉడాకి చెల్లించిన 6.81 లక్షల్లో ఎటువంటి వివెల్టి టాక్స్ ఉండదని, వివెల్టి టాక్స్ అనేది జీవీఎంసీకి సంబంధించినదని, ఉడా ఆర్టిఏ వివరణ ద్వారా తెలియజేశారు. గతంలో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లగా పనిచేసిన రాజబాబు, సంపత్ కుమార్, సాయికాంత్ వర్మ, ప్రస్తుతం పనిచేస్తున్న కేతన్ గార్గ్ కూడా పనోరమ ( గ్లోబల్ ఎంట్రాపోలీస్ ఏసియా ప్రైవేట్ లిమిటెడ్) విషయంలో సరేనా చర్యలు తీసుకోకపోవడంతో రెడ్డి వెంకట్రావు అనే వ్యక్తి లోకాయుక్తను ఆశ్రయించాడు. కంప్లైంట్ నెం.334/2024/బి1/ఎల్ఓకే/9312/2024లో చేశాడు. దీంతో లోకాయుక్త నుంచి అనేక సమన్లు జీవీఎంసీకి రావడంతో వీళ్ళ ఉద్యోగాలు ఎక్కడ పోతాయనే భయంతో వాటి అధికారులందరికి ఎక్కడ చుట్టుకుంటుందనే భయంతో 80 ఎకరాల్లో పనోరమ టవర్స్, పనోరమ విల్లాస్, సెలబ్రిటీస్ టవర్స్ కు వివెల్టి టాక్స్ విధించడం కోసం ఆగమేఘాలపై 22 ఫిబ్రవరి 2025న ప్రతిపాదన చేశారు. ప్రతిపాదన చేసిన దానిలో 2016 నుంచి కాకుండా 2022 నుంచి 2025 వరకు



వివెల్టి టాక్స్ విధించడానికి ప్రతిపాదన చేసి, 15 జులై 2025లో జీవీఎంసీ ప్రధాన కమిషనర్ కేతన్ గార్గ్ ఆమోదించారు. 2016 నుంచి విధించవలసిన వివెల్టి టాక్స్ రూ.64 కోట్లు కట్టవలసి ఉండగా రూ.26 కోట్లు కట్టించడానికి కమిషనర్ ఆమోదం తెలపడం వెనక కోట్ల రూపాయలు ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందువలనే రూ.38 కోట్లు మున్సిపల్ కార్పొరేషన్ కి రావలసిన ఆదాయానికి గండి కొట్టి, 64 కోట్లు కట్టవలసి ఉండగా కేవలం 26 కోట్లు కట్టేందుకే కమిషనర్ ప్రతిపాదన చేయడం వెనుక భారీ అవినీతి చోటు చేసుకుందని మున్సిపల్ రెవెన్యూ ఉద్యోగుల ఆరోపణలు చేస్తున్నారు. జీవీఎంసీ రావలసిన రూ.38 కోట్ల ఆదాయానికి ఎవరు బాధ్యత వహిస్తారని తోటి రెవెన్యూ ఉద్యోగులు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

2016 నుంచి 2022 వరకు వివెల్టి టాక్స్ లేకుండా హౌస్ టాక్స్ విధించిన ఉద్యోగులపై ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదు. ఈ మొత్తం వ్యవహారంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బందర్ రమేష్, శోభన్, రెవెన్యూ ఆఫీసర్లు అడప అప్పలనాయుడు, పి సురేష్, జోనల్ కమిషనర్లు బి సన్యాసినాయుడు, బి రాము హయాంలోనే మునిసిపల్ కార్పొరేషన్ కి కోట్ల రూపాయల రెవెన్యూ స్కాం జరిగినప్పటికీ వీళ్ళపై నేటి వరకు ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదు.. సరికదా స్పందన ఫిర్యాదును కూడా పక్కదారి పట్టించడం మున్సిపల్ కార్పొరేషన్లో సంచలనంగా మారింది. మున్సిపల్ కమిషనర్ల పనితీరుపై పలు విమర్శలకు తావిస్తుంది. కాళీ జాగకు వివెల్టిలు విధించకుండా హౌస్ టాక్సు కేటాయింపులో రెవెన్యూ ఇన్స్పెక్టర్లే తతంగమంతా జరిపినప్పటికీ మున్సిపల్ అధికారులకు తెలియకుండా ఇంతగా తతంగం జరిగే అవకాశమే ఉండదని, గ్రేటర్ కమిషనర్లను భాగస్వాములగా చేసుకొని, అధికారులు, సిబ్బంది కోట్ల అక్రమార్జనకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఆఫీసర్లు చేశారంటే కుదరదు, గతంలో పనిచేసిన కమిషనర్లు రాజబాబు, సంపత్ కుమార్, సాయికాంత్ వర్మతో పాటు ప్రస్తుతం పనిచేస్తున్న కేతన్ గార్గ్ కూడా



మహా విశాఖ నగర పాలక సంస్థ (జి.వి.యం.సి.)
స్పందన
(పరిష్కార వేదిక)

ఆర్.సి. నెం. 413/2023/A1/ZONE-II వారి కార్యాలయము తేది: 20.11.2023 మండలము / మునిసిపాలిటీ: Zone-II, Madhurawada, GVMC

ఫిర్యాదు నెం & తేది : VSP20231120573 | 20.11.2023

అర్జీదారు పేరు : Sri. REDDI VENKATA RAO

అర్జీదారు ఫోన్ నెం. : 7893622843

ఫిర్యాదు వివరములు : GVMC జోన్ -2 పరిధిలో M/S GLOBAL ENTROPLOLIS ASIA PVT LTD VUDA PLAN APPROVAL RC NUMBER 195A/05/PLG/L5, Dated 07/09/2015. ... 1P, ... 62.70 ... VLT ...

| ఫిర్యాదు | వివరణ |
|---|---|
| 1)VLT ... | ... M/S GLOBAL ENTROPLOLIS ASIA PVT LTD వారు సర్వే నెంబర్ 1P, ... 62.70 ... VUDA ... GVMC ... రూ. 6.81 కోట్లు ... 05.02.2009 ... M/S GLOBAL ENTROPLOLIS ASIA PVT LTD వారు GVMC ... రూ. 6.81 కోట్లు ... GVMC, జోన్-2 రెవెన్యూ విభాగం వారు VMRDA వారికి తేది 30.10.2023 న Letter Rc.No 989/2023/GVMC/REV. ZONE-II/05/A1 ... VMRDA ... |

భాగస్వామి అయ్యారని పనోరమ సంస్థకు వివెల్టి టాక్స్ లో రూ.64 కోట్లకు కట్టవలసి ఉండగా రూ.26 కోట్లకు ప్రతిపాదన చేయడంలో మునిసిపల్ ప్రధాన కమిషనర్ కీలక పాత్ర పోషించారని విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తుంది. కోట్లు విలువచేసే వివెల్టి ట్యాక్స్ వ్యవహారంలో కమిషనర్ ప్రమేయం లేనిదే జారీ అయ్యే ప్రసక్తే లేదు. అలాంటిది వివెల్టి టాక్స్ విధించకుండానే హౌస్ టాక్స్ లు కావాలనే మునిసిపల్ నిబంధనలకు వ్యతిరేకంగా విధించారని, మున్సిపాలిటీ చట్టాన్ని తన చుట్టంగా మార్చుకొని అక్రమార్కులు ఇచ్చే ముడుపులకు లాలూచీపడి గ్రేటర్ కమిషనరే మున్సిపల్ చట్టాన్ని చెత్తబుట్టలో వేసి, తమ ఇష్టానుసారం వ్యవహరిస్తూ మున్సిపల్ చట్టం పరువు తీసి, గాలికి వదిలేసారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

2016 నుంచి వివెల్టి టాక్స్ కట్టించకుండా హౌస్ టాక్స్ లు కట్టించి భారీ అవకతవకలకు పాల్పడిన రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఆఫీసర్లు, జోనల్ కమిషనర్లు అవినీతి బట్టబయలైనప్పటికీ వీళ్లను క్రమశిక్షణ చర్యల కింద ఉద్యోగం నుంచి తొలగించకుండా వీళ్ళ అవినీతిలో భాగస్వామ్యమైన గ్రేటర్ కమిషనర్లు రాజాబాబు, సంపత్ కుమార్, సాయి కాంత్ వర్మ ప్రస్తుత కమిషనర్ కేతన్ గార్గ్ బాధ్యతలు నుండి తొలగించకుండా జీవీఎంసీ, వేపగుంట, జోన్ 8లో ఇటీవలే సౌకర్యం సెంటర్లో రూ.50 లక్షల హౌస్ టాక్స్ లు వసూలు చేసిన సొమ్మును సకాలంలో బ్యాంకకు జమ చేయలేదని అతనిపై క్రమశిక్షణ చర్యల కింద సస్పెండ్ చేశారు. కింద స్థాయి ఉద్యోగి రూ.50 లక్షలు సకాలంలో కట్టలేనందుకు సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు 2016 నుంచి ఇప్పటివరకు పనోరమ వివెల్టి టాక్స్ లో రూ.34 కోట్లు రూపాయల మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న జీవీఎంసీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఆఫీసర్లపై ఎందుకు క్రమశిక్షణ చర్యల కింద సస్పెండ్ చెయ్యలేదని, కింద ఉద్యోగులు తప్పు చేస్తే సస్పెండ్ చేసే ఉన్నతాధికారులు, మున్సిపల్ శాఖలో కీలక ఉద్యోగంలో ఉంటూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న అధికారులపై ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదో చెప్పాలని గ్రేటర్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు!

# అర్జీదారులు తమ అర్జీల ను ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు

**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 20 :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను (పి జి ఆర్ ఎస్ ) నేడు సోమవారం ఉదయం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం కలెక్టరేట్ తో పాటు అన్ని మండల, మునిసిపల్, డివిజనల్ కార్యాలయాల్లోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఎవరైనా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్ ) కు అనివార్య కారణాలు వలన రాలేనివారు తమ అర్జీలను ఆన్ లైన్ ద్వారా మీకోసం. ఏపీ. జి ఓ వి. ఇన్ అనే వెబ్సైట్లో నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. అర్జీదారుల అర్జీల సమాచారం కోసం 1100 ( ఒకటి ఒకటి సున్నా సున్నా )కు కాల్ చేసి తమ అర్జీల స్థితిని తెలుసుకోవచ్చున్నారు. కావున అర్జీదారులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు



# లిక్కర్ స్కాంలో చట్టం తన పని తాను చేసుకువెళ్తుంది

- లిక్కర్ స్కాంలో ఉన్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- పివిఎన్ మాధవ్ ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు
- ఢిల్లీ లో మీడియా తో చిట్ చాట్

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్నం, జులై 20** :ఏపీ లిక్కర్ కుంభకోణంలో మిథున్ రెడ్డి అరెస్టును స్వాగతించిన ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ దేశంలో ఎక్కడ లేని విధంగా ఏపీలో లిక్కర్ స్కాం జరిగింది.ఢిల్లీ లిక్కర్ కుంభకోణం పై తొలి పోరాటం బిజెపి చేసింది,డిజిటల్ పేమెంట్ లేకుండా లిక్కర్ సొమ్ము దోచేశారు ఇదే విషయం పై వైసీపీ ప్రభుత్వం పైన ఆనాడు బిజెపి పోరాటం చేసింది అది నేడు దర్యాప్తులో తేలింది, లిక్కర్ స్కాం దర్యాప్తులో చట్టం తన పని తాను చేసుకువెళు ్తంది.లిక్కర్ స్కాంలో ఉన్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకో వాలి.లిక్కర్ స్కాం దర్యాప్తును ఏపీ పోలీసులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు,లిక్కర్ స్కాం లో అరెస్టులు జరిగాయి.ప్రభుత్వం వెంటే మేమున్నాం రాష్ట్రంలో బీజేపీ బలోపేతం కోసం ఒక రోడ్ మ్యాప్ తో ముందుకు వెళ్తున్నాం, ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగిరే విధంగా ప్రణాళికలు రచిస్తున్నాం,నిన్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశాను.రేపు కేంద్ర మంత్రులను కలిసి ఏపీ అభివృద్ధి అంశాలను చర్చిస్తా,ప్రతి గ్రామాల్లో జాతీయ వాదం ఉన్న వారిని బలంగా పార్టీ కోసం ఉపయోగించుకుంటాము.మాకు ఏపీ లో 8 మంది ఎమ్మెల్యేలు, మంత్రి సత్యకుమార్ ఉన్నారు.ముగ్గురు లోక్ సభ ఎంపీలు అందులో భూపతిరాజు శ్రీనివాస వర్మ కేంద్ర మంత్రి, ఇద్దరు రాజ్యసభ సభ్యులు కూడా ఉన్నారు.27 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా యాత్రలు చేస్తున్నాము.కడప నుంచి యాత్రను ప్రారంభిస్తాం.కలియుగ వెంకటేశ్వర స్వామి యొక్క తొలి గడప కడప నుంచి యాత్ర ప్రారంభిస్తాం,కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజల్లోకి తీసుకెళ్తాం,ఏపీ పేరును యోగాంధ్ర పేరుగా మార్చేలా యోగా కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు.రాష్ట్రంలో టిడిపి, జనసే న



,బీజేపీ కలిసి పని చేస్తుంది,విశాఖ రైల్వే జోన్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం,ఆపరేషనల్ రైల్వే జోన్ మార్చేందుకు కృషిచేస్తున్నాం, త్వర లోనే రైల్వే జోన్ పనులు పూర్తి స్థాయిలో ప్రారంభం అవుతాయి.

ఈకార్యక్రమంలో బిజెపి రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో సుపరిపాలన చుట్టూ ఆరోపణలే...?!

- కరాసువలస కేజీబీవీ వ్యవహారంపై ప్రభుత్వం దర్యాప్తు నిర్వహించాలి
- జిల్లాలో ఉపాధి, విద్యా, వైద్యం, అంగన్వాడి, రేషన్ డీలర్లు తదితర నియామకాలపై వచ్చిన ఆరోపణలపై సమాధానం చెప్పాలి
- నాయకులు మాటలకు వత్తాసు పలికి ఉద్యోగులను తొలగిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి
- పాలకుల చెప్పు చేతల్లో జిల్లా అధికారులు తప్పు చేయటం బాధాకరం
- బదిలీలకు, పోస్టింగ్ లకు సిఫార్సు లేఖలా...?
- జిల్లాలో పాలన అవినీతి ఆరోపణలమయమైందన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురుపాం /పార్వతీపురం:పెన్ పవర్,జులై 20:** జిల్లాలో సుపరిపాలన చుట్టూ ఆరోపణలు రావడం బాధాకరమని, కూటమి పాలకులు ఉద్యోగాలు తొలగించడం...వాటిని అమ్ముకోవటం చేస్తున్నారని అని పలు పత్రికలు కథనాలు ప్రచురించడం ఇంకా బాధాకరమని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జి బత్తిన మోహన్ రావు, జిల్లా ఓబీసీ చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభమైనప్పటి నుండి జిల్లాలో పాలనాపరమైన వ్యవహారాలపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఉద్యోగాలు తొలగింపు, కొత్త వారి నియామకం, బదిలీలు తదితర వాటిపై పలువురు కూటమి నాయకులపై ఆరోపణలు రావటం బాధాకరమన్నారు. గత కొద్ది రోజులుగా సాలూరు మండలం కరాసువలస కేజీబీవీ స్పెషలాఫీసర్ ప్రశాంతితో పాటు వంట పని వారి సస్పెన్షన్ల వ్యవహారంలో సాక్షాత్తు జిల్లా మంత్రి, మంత్రి అనుచరులు, జిల్లా కలెక్టర్ తదితరుల వ్యవహార శైలిని ఆరోపిస్తూ పలు పత్రికలు కథనాలు వెల్లడిస్తున్నాయన్నారు. ఇది కూటమి పాలనకు నిదర్శనమా...? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి అనుకూల, ప్రతికూల పత్రికలు సైతం ఆరోపణలు గుప్పిస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ఏర్పడినప్పటి నుండి ఉపాధి, వెలుగు, మధ్యాహ్న భోజనం, పాఠశాలల్లో చిరు ఉద్యోగుల తొలగింపుతో పాటు వాటి నియామకాల పట్ల పలువురు నేతలు ఆరోపణలు ఎదుర్కోవటాన్ని పత్రికలు గగ్గోలు పెడుతున్నాయన్నారు. అంతేకాకుండా విద్య, వైద్యం, రేషన్ డీలర్లు, అంగన్వాడీ తదితర నియామకాల పట్ల అవినీతి ఆరోపణలు రావటం జిల్లాలో అవినీతి పాలన జరుగుతోందనటానికి నిదర్శనం అన్నారు. ఉద్యోగుల సాధారణ బదిలీలకు, ఇటీవల జరిగిన గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలకు పాలకులు సిఫార్సు లేఖలు ఇవ్వటం, ఫోన్లు చేయటం సిగ్గుచేటు అన్నారు. అంతేకాకుండా వారి పి.ఏ. ల మంటూ పలువురు పలువురు వ్యక్తులు అధికారులకు ఫోన్లు చేయటం విచారకరమన్నారు. ముఖ్యంగా పాలకులు చెప్పు చేతల్లో జిల్లా అధికారులు తప్పు చేయటం బాధాకరమన్నారు. నాయకులు మాటలకు వత్తాసు పలికి ఉద్యోగులను తొలగిస్తున్న అధికారులపై దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జ్ విద్యా శాఖ అధికారి నియామకం పట్ల కూడా ఆరోపణలు వచ్చాయన్నారు. ముఖ్యంగా కరాసువలస కేజీబీవీ వ్యవహారంపై ప్రభుత్వం కమిటీ వేసి దర్యాప్తు నిర్వహించాలన్నారు. అలాగే "వంట పోస్టులకు లంచాలు తినేశారు " పత్రికల్లో వచ్చిన కథనాలపై దర్యాప్తు నిర్వహించి ఆ నియామకాలను రద్దు చేయాలన్నారు. కంచే చేను మేసినట్లు సుపరిపాలన అందించాల్సిన మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ఆరోపణలు ఎదుర్కోవటం అత్యంత విచారకరమన్నారు. దీనిపై తక్షణమే ప్రభుత్వం స్పందించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సుపరిపాలనకు తొలి అడుగు అని... ప్రచారం నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం పార్వతీపురం మన్యం జిల్లాలో ఎదుర్కొంటున్న ఆరోపణల పై దృష్టి సారించాలన్నారు. ఇటీవల వస్తున్న ఆయాపత్రిక కథనాలపై ప్రజలకు ఇటు పాలకులు వాటి జిల్లా అధికారులు సమాధానం ఇవ్వాలన్నారు.

## మీకోసం వెబ్సైట్ లోనూ అర్జీలు నమోదు..



**కురుపాం /పార్వతీపురం,పెన్ పవర్, జూలై 20 :** మీకోసం వెబ్సైట్ లోనూ అర్జీలు నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) లో సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పిజిఆర్ ఎస్ వివరాలు 1100 నంబరుకు ఫోన్ చేసి కూడా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లోనూ అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

## జీవో నెంబర్ 3పై ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకావాలని పిలుపు

- జనసేన నేత డాక్టర్ వంపూరు గంగులయ్య



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 20:** జీవో నెంబర్ 3 అమలుపై ప్రజాభిప్రాయాలను సేకరించేందుకు పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరంలో ఈ నెల 22వ తేదీన గిరిజన సంక్షేమ సంచాలకులు సదా భార్గవి అధ్యక్షతన వర్క్‌షాప్ జరగనుంది. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గం మరియు అరకు పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య గిరిజన చట్టాల పరిరక్షణ కోసం అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అయన మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజన హక్కులకు జరిగిన అన్యాయాన్ని సరి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సాంకేతిక అంశాలను అధిగమిస్తూ ప్రజల అభిప్రాయాల ఆధారంగా ముందుకు సాగుతున్నదని తెలిపారు. జీవో నెంబర్ 3 అమలు,గిరిజనుల హక్కుల పరిరక్షణ కూటమి ప్రభుత్వానికి అంకిత భావం ఉన్నదని, దీనికి ప్రత్యక్ష సాక్ష్యమే ఈ వర్క్‌షాప్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు, గిరిజనులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొని తమ అభిప్రాయాలను, వినతిపత్రాలను గిరిజన సంక్షేమ సంచాలకులకు అందజేయాలని ఆయన సూచించారు. ఇది ప్రజల హక్కుల పరిరక్షణకు, గిరిజన సమాజ భవిష్యత్తు కోసం చాలా కీలకమైన సమయమని గుర్తుచేసిన డాక్టర్ వంపూరు గంగులయ్య, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం

పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 20:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్‌ను పాడేరు ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్ట్‌తో ప్రజాస్వామ్య విలువలు పాతాళానికి తొక్కబడినట్లు అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ, రాష్ట్రాన్ని చక్కగా పాలించలేకపోతున్న కూటమి ప్రభుత్వం, ప్రజల అసంతృప్తిని దాచిపెట్టేందుకు ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు, అరెస్టులతో వేధింపులు కొనసాగిస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల మద్దతు కోల్పోతున్న ఈ ప్రభుత్వం రెడ్ బుక్ పాలనను అమలు చేస్తూ, ప్రజాప్రతినిధుల గొంతు నొక్కే దురుద్దేశంతోనే వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "రెడ్ బుక్ పాలనను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. పాలనను మరిచి, వైఎస్సార్‌సీపి నేతలను లక్ష్యంగా చేసుకుని కుట్రలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారు"అని హెచ్చరించారు. ఇక, గత ప్రభుత్వ హయాంలో లేనటువంటి లిక్కర్ స్కాంను కృత్రిమంగా సృష్టించి, రాజకీయ దురుద్దేశంతో అరెస్టులు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఎంపీ మిథున్ రెడ్డి నిర్దోషిగా,కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఇటువంటి దుర్మార్గపు చర్యలపై రాష్ట్ర ప్రజలు, మిథున్ రెడ్డి కుటుంబానికి అండగా నిలవాలని, ప్రభుత్వం నిరంకుశ వైఖరికి గట్టి ప్రతిఘటన ఇవ్వాలని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు పిలుపునిచ్చారు.

## కోహన్స్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో బీఎస్సీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు.







**పరవాడ(పెన్ పవర్) జూలై 20:** జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ఉన్న ప్రముఖ ఫార్మా పరిశ్రమ కోహన్స్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఆదివారం కూర్మన్నపాలెం హోటల్ సిగ్నట్లో వాక్ ఇన్ డ్రైవ్ నిర్వహించారు. పరవాడ, అచ్యుతాపురం, జగ్గయ్యపేట (ఆంధ్రప్రదేశ్) తదితర ప్రాంతాల్లో ఉన్న కోహన్స్ లైఫ్ సైన్సెస్ ఉత్పత్తి కేంద్రాల్లో ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ప్రతిభ, అనుభవం గల తాజా బీఎస్సీ అభ్యర్థుల నుండి నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీం (ఎన్ఎటిఎస్) కింద దరఖాస్తులను ఆహ్వానించారు. మొత్తం 116 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారిలో 24 మంది అభ్యర్థులు ఎంపిక చేయబడ్డారు, అందులో 6 మంది మహిళా అభ్యర్థులు కూడా ఉన్నారని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వంశీధర్ (టాలెంట్ అక్విజిషన్ హెడ్), సురేష్ ( ఏపీఐ యూనిట్-1 హెచ్ఆర్ హెడ్), ఇతర టెక్నికల్, హెచ్ఆర్ టీం సభ్యులు, ఇంటర్వ్యూలకు వచ్చిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి డిమాండ్

షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసుల ఉద్యోగ భద్రత కోసం ప్రత్యేక నియామక చట్టం తేవాలి

జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 20:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏజెన్సీ ప్రాంతాలలో ఉద్యోగాలను స్థానిక ఆదివాసులకే ఇవ్వాలని,వంద శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, ఐదో షెడ్యూల్డ్ చట్టాలకు అనుగుణంగా ప్రత్యేక నియామకాల చట్టాన్ని తేవాలని ఆదివాసి జెఏసి జిల్లా చైర్మన్ రామారావు దొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మెగా డిఎస్సీలో ప్రకటించిన ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులను స్థానిక ఎస్టిలతో భర్తీ చేయాలని కోరారు. ఇది కేవలం ఒక డిమాండ్ కాదని, భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమై ఉన్న అంశమని గుర్తుచేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తీసుకున్న జివో 275 (1986, ఎన్టీఆర్ ప్రభుత్వం) మరియు జివో 3 (2000, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం) నిర్ణయాలను ఆయన ఉదహరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1), ఐదో షెడ్యూల్ ప్యారా 5(1) %డ% 5(2) ప్రకారం ఆదివాసుల జీవనోపాధి,భద్రత, అభివృద్ధికి ప్రభుత్వం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జివో నంబర్ 3 రద్దు అనంతరం ఏజెన్సీ ప్రాంత ఆదివాసులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు గత నాలుగున్నర ఏళ్లుగా జెఏసి నిరంతర పోరాటం చేస్తోందన్నారు. ప్రభుత్వం మూడు విధానాలు %-% వంద శాతం, ఏబై శాతం, జనాభా ఆధారిత కోటా %-% లో ఏదో ఒకదాన్ని అనుసరించాలని యోచిస్తున్నప్పటికీ, వీటిపై తమ అభిప్రాయాలను అధికారికంగా తెలియజేశామని అన్నారు. ఇప్పటికే అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మిజోరం, మేఘాలయ మరియు లక్షద్వీప్ వంటి ప్రాంతాల్లో స్థానిక ఎస్టిలకు 80-100 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని గుర్తుచేశారు. లడఖ్‌లో సైతం ఇటీవలి ఉత్తర్వుల ప్రకారం 85% స్థానికులకు, 10% ఈడబ్ల్యూఎస్ , 5% ఇతరులకు రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని తెలిపారు. ఇంకా మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఇచ్చిన 50 శాతం రిజర్వేషన్లపై పరిమితి (ఇంద్రసాహ్ని తీర్పు) షెడ్యూల్డ్ ప్రాంతాలకు వర్తించదని, ప్రస్తుతం రాష్ట్రంలో ఇప్పటికే రిజర్వేషన్లు 59.5 శాతం చేరుకున్నాయని తెలిపారు. జనాభా ఆధారిత కోటా షెడ్యూల్డ్ ప్రాంతాల్లో వర్తించదని, ఇది చట్టపరంగా, సామాజికంగా ప్రమాదకరమని, వలసలను ప్రోత్సహించి ఆదివాసుల భూముల దుర్వినియోగానికి దారితీస్తుందని హెచ్చరించారు. ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ ప్రతిభ భారతితో అన్ని ఐటిడిఏల పరిధిలో జరుగుతున్న సమీక్ష సమావేశాలను స్వాగతిస్తున్నామని, కానీ ప్రభుత్వం తాత్సారంగా వ్యవహరించకుండా తక్షణమే నియామకాల చట్టం తేవాలని డిమాండ్ చేశారు. నియామకాల చట్టం రూపకల్పన కోసం అన్ని ఐటిడిఏలలో ఆదివాసుల అభిప్రాయాలు తీసుకోవడానికి, అర్జీలు స్వీకరించేందుకు ప్రత్యేక ఐఏఎస్ అధికారిని నియమించాలని కోరారు.

## అదుపుతప్పి లారీ కాలువలోకి దూసుకెళ్లిన ఘటన - డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలోని దుచ్చరపాలెం వంతెన వద్ద ఆదివారం ఉదయం ఒక టిప్పర్ లారీ అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. గూడెం కొత్త వీధి నుండి చింతపల్లి వైపు వెళ్తున్న ఈ లారీ, దుచ్చరపాలెం బ్రిడ్జి వద్ద ఉన్న మలుపులో నియంత్రణ కోల్పోయి రోడ్డు నుండి సుమారు 30 నుండి 40 అడుగుల లోతున్న కాలువలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో లారీ పూర్తిగా కాలువలోకి దిగిపోయినప్పటికీ, డ్రైవర్‌కు మాత్రం స్వల్ప గాయాలే కలిగినట్టు సమాచారం.

## అర్వీనగర్‌లో శ్రీ నూకాలమ్మ తల్లికి సారె సమర్పణ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం అర్వీనగర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లికి ఆదివారం నాడు ఆషాడ మాసం సందర్భంగా సారె సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సహ కన్వీనర్ కొక్కుల లావణ్య గీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఊరేగింపు కూడా నిర్వహించబడింది. ఇందులో మండలం మహిళా కన్వీనర్ గెమ్మెల నర్సమ్మ, మండల ధర్మప్రచారక్ వీరముష్టి వీరాస్వామి పాల్గొన్నారు. అలాగే అర్వీనగర్, మర్రిపాలెం, కాకరపాడు, కొత్తవెదురుపల్లి, గూడెం కాలనీ గ్రామాల నుండి వచ్చిన మహిళలు, పిల్లలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి సేవలో పాల్గొన్న అందరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 20 :** విశాఖపట్నం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జులై 21 ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో తమ వివరాల తో పాటు వారి సమస్యల కు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారు లు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నా మని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామ న్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియో గం చేసుకోవాలని ప్రకటనలో కోరారు. కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి

అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్రదించ వచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల హామీల్లో చెప్పినట్టు నిరుద్యోగ భృతి తొందర్లోనే అందిస్తామని





- చంద్రబాబు నాయకత్వంలో నెంబర్ వన్ గా ఆంధ్రా
- భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి, పెన్ పవర్ జూలై 20 :** వైసీపీ హయాంలో అన్ని రంగాల్లో కుదేలైన రాష్ట్రాన్ని మళ్లీ నెంబర్ వన్ గా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండలం రామవరంలో ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. ఏడాది పాలనలో ప్రభుత్వం అందించిన అభివృద్ధిని.. సంక్షేమాన్ని వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ఎన్నికల్లో చెప్పిన హామీలన్నీ నెరవేరుస్తున్న ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. రూ.2 వేల పెన్షన్ ను రూ.3 వేలు చేయడానికి జగన్మోహన్ రెడ్డికి అయిదేళ్లు పట్టిందని.. అధికారంలోకి వచ్చిన తక్షణమే చంద్రబాబు రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలు చేశారని గుర్తు చేశారు. అలాగే 42 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వగా, కూటమి ప్రభుత్వం దానికి 60 శాతం మించి 67 లక్షల మందికి తల్లికి వందనం అందిస్తోందని వివరిం చారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయా న్ని వచ్చే నెలలో ఇవ్వనున్నట్టు చెప్పారు. ఎన్నికల హామీల్లో చెప్పినట్టు నిరుద్యోగ భృతి తొందర్లోనే అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, రామవరం సర్పంచ్ ఎర్ర రాజు, తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, శ్రీకాంత్ రాజు, గంట్రెడ్డి రమేష్, బలిరెడ్డి మల్లికార్జునరావు, అప్పల రాము తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం .

- విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.
- జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్.





**విశాఖ దక్షిణం, పెన్ పవర్ జులై 20 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయా లలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం 2025 జులై 21వ తేదీ సోమవా రం ఉదయం 11.00 గంటల నుండి మధ్యా హ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జులై 21వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరు చుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిష నర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## ప్రమాదవశాత్తు చెరుకురసం మిషన్ లో చెయ్యి నలిగిపోయి సర్జరీ జరిగిన యువకుడికి ఆర్థిక సహాయం



**గాజువాక :పెన్ పవర్, జూలై 20:**జీవీఎంసీ 65వ వార్డ్ వాంబే కాలనీ లో నివాసం ఉంటున్న సోదరుడు శివకుమార్ జీవనోపాధిగా చెరుకు రసం బండి నిర్వహిస్తూ వస్తున్నాడు అందులో భాగంగానే జూలై 06 తేదీన మధ్యాహ్నం చెరుకు రసం చేస్తుండగా మిషన్ లోకి తన కుడి చెయ్యి వెళ్ళిపోయి పూర్తిగా నుజ్జు అయిపోయింది వెంటనే కేజీహెచ్ హాస్పిటల్ కి తరలించి సర్జరీ చేయడం జరిగింది ప్రస్తుతం సోదరుడు శివ ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నాడు ఇంటికి ప్రధాన సూత్రధారి అతనే అవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని సోదరులకు తెలియజేయడం జరిగింది అందులో భాగంగానే ఈరోజు జనసేన పార్టీ సంయుక్త టిడిఎస్ ఫౌండేషన్ వారందరూ సహాయ సహకారాలతో సోదరుడు శివకి 11,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అనిల్,శ్రీను,కార్తీక్,యశ్వంత్,హరీష్,జ్యోతి,సురేష్,బొడ్డేపల్లి సంతోష్ కుమార్,మహేష్ ,దుర్గాప్రసాద్, త్రినాథ్, రాజకుమార్, దిలీప్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు తో కార్మికులు కి ఉల్లాసం



**గాజువాక : పెన్ పవర్, జూలై 20:**పనిలో నిమగ్నం అయిపోయి కాలం గడిపేస్తూ ఉన్న కార్మికులు క్రీడలు ఆడినప్పుడే ఉల్లాసం గా ఉంటారని ఉక్కు ట్రాఫిక్ విభాగధిపతి డి. విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఉక్కునగరం తృష్ణ గ్రౌండ్ లో ట్రాఫిక్ డిపార్ట్మెంట్ క్రికెట్ లీగ్ సీజన్ -2 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ కార్మికులు కి ఉక్కు లో బంగారు భవిష్యత్ ఉందని అందరు భద్రత తో క్రమశిక్షణ తో పని చేయాలని సూచించారు. అప్పుడప్పుడు ఇటువంటి క్రీడలు తో ఉత్సాహం గా ఉంటారని అందరూ ఐక్యమత్యం తో ఉండాలని అన్నారు. అనంతరం గెలిపొందిన టీమ్స్ కి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ డిపార్ట్మెంట్ డీజీఎం ఎన్. శ్రీధర్,కార్మికులు శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్, రామన్న, మాటూరి రాము, జగదీశ్, కోటి,నాయుడు, రాజా, అనిల్,హేమంత్, మురళి, ఎర్రం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి కూటమి తో సాధ్యం రాష్ట్ర అధ్యక్షుడు: పల్లా





- మహావిశాఖ నగరపాలక సంస్థ వార్డుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో కృషి చేస్తా : మేయర్ పీలా
- అభివృద్ధిలో స్మార్ట్ వార్డ్ గా తీర్చిదిద్దుతాం ,:బోండా

**గాజువాక : పెన్ పవర్,20జూలై:** 87వ వార్డు పరిధి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇవాళ వార్డ్ అభివృద్ధి కోసం సుమారు 6 కోట్ల రూపాయలతో శంకుస్థాపన పనులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు,గాజువాక నియోజకవర్గ శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు , విశాఖ నగర్ మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, సీఎం నిరంతరం ప్రజల కోసం ఆలోచిస్తూ పనిచేసే విజనరీ నాయకుడని అతనితో పని చేయడం మా అదృష్టమని అన్నారు. ఈ సందర్భంగా పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ వార్డ్ అభివృద్ధి పనులకు నిధుల మంజూరు చేయించి అభివృద్ధి పనులు పూర్తి అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా బొండా జగన్నాథం మాట్లాడుతూ వార్డ్ అభివృద్ధి పనులకు ముఖ్య అతిథుల సహకారంతో నిధులు మంజూరు చేయించుకోగలిగానని వారు నా వార్డులో మిగిలిన పనులకు కూడా నిధులు మంజూరు చేయించే విధంగా కృషి చేసి స్మార్ట్ వార్డ్ గా తీర్చిదిద్దె విధంగా కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీను, నియోజకవర్గ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, రౌత్ శ్రీనివాసరావు, మొల్లు ముత్యాలు, పుర్రె సురేష్, వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, క్లస్టర్ ఇంచార్జ్ సూరిశెట్టి పెంటారావు, సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, పావాడ వెంకటరమణమూర్తి, డివి అప్పారావు, డివి సూరిబాబు, వర్రే రాంబాబు, కే. శ్రీనివాస్ నాయుడు, ఆనంద్ కుమార్.పోతల కృష్ణ, జాన్ రమేష్, దాలయ్య, ఏటీయన్ మూర్తి, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు, పాతవాడ్లపూడి రెసిడెన్షియల్ వెల్ఫేర్ శ్రీ నిలయం అసోసియేషన్. వార్డ్ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు,కుతంత్రాలు, అరాచకాలు రోజు రోజుకి పెరుగుపోతు ఉన్నాయి

- కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు
- ఎం.పీ మిదున్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా కండిస్తున్నాం.
- వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు -కె.కె రాజు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జులై 20 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు,కుతంత్రాలు,అరాచకాలు రోజు రోజుకి పెరుగుపోతుఉన్నాయి. ముఖ్యంగా గౌరవ శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక.. కూటమి ప్రభుత్వం 164 స్థానాల్లో గెలిచినాసరే ఎన్నికలై సంవత్స రం కాలం పూర్తి కాకముందే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడికి పర్యటనకు వెళ్లినా వేలాది గా ప్రజలు తరలివస్తున్నారు.. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు యాక్టీవ్ గా ఉంటే ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై వ్యతి రేకత వస్తుంది ప్రజలు తిరగబడతారనే ఉద్దేశం తో లేని లిక్కర్ స్కామ్ ను తీసుకువచ్చి ఎక్కడా ఎలాంటి ఆధారాలు లేకుండా గత కొన్ని నెలలు గా కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న కొన్ని పత్రికల్లో కొన్ని టీవీ ఛానల్లో తప్పుడు కథనాలతో ప్రచారాలు చేసి ఆకథనాలు నిజం చేస్తూ ఒక్కొక్కరిని అరెస్టులు చేస్తున్నారు.. అందులో భాగంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకులు,రాజంపేట ఎంపీ మిదున్ రెడ్డి గారిని అన్యాయంగా,అక్రమంగా అరెస్టు చేశారు. ఈ అరెస్టు మేము తీవ్రంగా కండిస్తున్నాము. ఇది నూటికి నూరుశాతం అక్రమ అరెస్టు..వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేద్దామనే ఉద్దేశంతో మీరు ఇదేవిదంగా అక్రమ అరెస్టులు కొనసాగిస్తే రాష్ట్ర ప్రజలు మరియు వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు చూస్తూ ఊరుకోరు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబు తారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఎవరైతే అరెస్టులకు గురుఅయ్యారో వారందరి మేము అండగా నిలబడతాము వారి అక్రమ అరెస్టులకు నిరసనగా మేము ఏపోరాటానికైన సిద్ధం.

## 85వ వార్డులో అమ్మ చారిటబుల్ ట్రస్టు, శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం





**గాజువాక :పెన్ పవర్, జూలై 20:** జీవీఎంసీ 85 వ వార్డు పరిధి, పినమడక జడ్పీ హైస్కూల్ లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు 85 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించడమైనది.

ఈ కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు మరియు 85 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశే%శీ%ద్ర రావు మరియు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ , బలిరెడ్డి సత్యనారాయణ కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొ%శీ%ప వెంకట రావు, వైస్ చైర్మన్ .అర్జున, ట్రస్ట్ సభ్యులు వార్డు నాయకులు గొల్లివిల్లి నూకరాజు గంతకోరు అప్పారావు, విందుల రాజు, కడవల రమణ, నాగిబిల్లి లక్ష్మణ్ , గొడ్డు గురుమూర్తి, మేడిచెట్టు వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు,ఎలమంచిలి శ్రీను, కొయ్య సింహాద్రి, బొబ్బరి పెంటారావు, పూడి యుగంధర్, గీత అన్నపూర్ణ, రావాడ శిరీష, కొత్తూరు పినమడక, డొంకాడ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ ఉచిత కంటి వైద్య శిబిర%శీ% లో 106 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు %డ% ఐ డ్రాప్స్ అందించారు. 24 మంది రోగులను కంటి ఆపరేషన్స్ కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్ లో ఆపరేషన్ నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బృందాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ వైద్య శిబిరం లో శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణుడు డా. దీపక్ , కాంప్ మేనేజర్ అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ దీపిక , ఇతర వైద్య సిబ్బంది మరియు యూత్ పాల్గొన్నారు.

# లంకెలపాలెం జంక్షన్లో రోడ్డు ప్రమాదలో మహిళ మృతి.





**లంకెలపాలెం( పెన్ పవర్ ) జూలై 20:** జంక్షన్లో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సుమారు రెండు గంటల సమయంలో జంక్షన్ లో సిగ్నల్స్ పడిన తర్వాత రోడ్డు దాటుతుండగా శ్రీరంగనగర్, లంకెలపాలెంకు చెందిన దాసరి ఆదిలక్ష్మి ( 67 ) ని ఏపీ 39 యు ఎన్ 8397 సిమెంట్ లోడ్ తో వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తన భర్తతో కలిసి కూర్మన్నపాలెంలోని కూతురు ఇంటికి వెళ్లేందుకు అటో ఎక్కడానికి రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగింది. అంతకు ముందు ట్రాఫిక్ రెడ్ సిగ్నల్ కారణంగా పూర్తిగా ఆగి ఉండగా, గ్రీన్ సిగ్నల్ పడిన వెంటనే వాహనాలు మెల్లగా కదలడం ప్రారంభించాయి. ఆమె భర్త ముందుగా రోడ్డు దాటి, ఆమె ఆ తరువాత దాటుతున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. మృతురాలి కుమారుడు దాసరి వెంకట కిరణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి డిఎస్పి విష్ణు స్వరూప్, సిఐ మల్లికార్జునరావు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదు ఆధారంగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రతి విద్యా సంస్థను ఒక తోటగా తీర్చిదిద్దండి

- పండ్ల జాతి మొక్కలు నాటి ఆదాయాన్ని పొందండి
- మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 20 :**మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు.ఆదివారం ఉద యం భీమిలి మండలంలోని కేజీబీవీ విద్యా సంస్థలో విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ వారు అందజే సిన పండ్ల జాతి మొక్కలను గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఒ నేతృత్వంలో నాటడం జరిగింది. అనంతరం జరిగిన మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ పండ్ల జాతి మొక్కలు నాటి ఆదాయాన్ని పొందండి అని ఆయన కోరారు. పండ్ల జాతి మొక్కలు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.ప్రతి విద్యా సంస్థను ఒక తోటగా తీర్చిదిద్దండి అని పిలుపునిచ్చారు

కేజీబీవీ విద్యాలయం ప్రిన్సిపాల్ గంగాకుమారి మాట్లాడుతూ తమ విద్యా సంస్థను ఒక నందనవనంగా తీర్చిదిద్దుతామన్నారు. తమ విద్యార్థులంతా పర్యావరణ హితంగా జీవించ డానికి అవగాహన నిరంతరంగా వస్తున్నామ న్నారు. విద్యార్థులంతా ప్రతిరోజు ఒక గంటపా టు మొక్కలు పెంచడానికి కృషి చేస్తున్నారన్నారు.

## 66వార్డు లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం





**గాజువాక:పెన్ పవర్, జూలై,20:**జివియంసి 66 అవార్డులో సుమారు జీవీఎంసీ నిధులు 50 లక్షల రూపాయలతో అజీమాబాద్ సున్ని జామా మసీదు ముస్లిం కబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణం గురించి ఈరోజు గాజువాక శాసనసభ్యుడు ,ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ మరియు గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ వార్డ్ అధ్యక్షుడు గోమాడ వాసు జనసేన నాయకుడు గంధం వెంకటరావు , జనసేన ఇంచార్జ్ రమణ , మాజీ కౌన్సిలర్ లంక లతా, చెరుకూరి నాగేశ్వరరావు ,అజిమాబాద్ సున్ని జామా మసీదు ముతవల్లి మదిన వల్లి, ఎండి ఇషాక్ అన్సర్ వల్లి మోతి గున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి రిజ్వాన్ జాబేద్ సాయిరాం భాషా ఇమామ్ లక్ష్మణరావు నన్న అన్వర్ గున్న మున్వర్ ,స్వర్ణపుడి సత్యనారాయణ తారకేశ్వరరావు ముస్లిం మత పెద్దలు ముస్లిం యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారి పైనా,

- పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ప్రత్యేక డ్రైవ్
- పట్టుబడిన మందుబాబులకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో కౌన్సిలింగు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం,జులై 20 :**విజయనగరం జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించి నా, విద్యాసంస్థలకు 100మీటర్ల పరిధిలో సిగరెట్స్, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జూలై 20న హెచ్చరించా రు. బహిరంగ ప్రదేశాల్లో మందుబాబులపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టేందుకుగాను, విద్యాసం స్థలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులు విక్రయించిన వ్యాపారులపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందు లకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని, పట్టుబడిన మైనర్లుకు, మందుబాబులకు కౌన్సిలింగు నిర్వహించాలని అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా సంబంధిత పోలీసు అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా లే-అవుట్లు, గ్రామ శివారు ప్రాంతాల్లో ను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది డ్రోన్స్ తో దాడులు నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న మందుబాబులపై కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

అదే విధంగా విద్యాసంస్థలకు 100మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు చేసే కిరాణా, పాన్ షాపు వ్యాపారులపై కూడా దాడులు చేపట్టామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై సి ఓ టి పి ఏ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, వారిపై జరిమానాలు విధించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై జూలై 19న ఒక్కరోజు నే 255 కేసులు నమోదు చేశారు. అదే విధంగా విద్యా సంస్థలకు సమీపంలో పొగాకు ఉత్పత్తు లు విక్రయించిన వారిపై 53 కేసులు నమోదు చేసి, జరిమానగా వారిపై రూ.8,500/- విధించా లని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

మద్యం సేవించి, పట్టుబడిన మందుబాబులకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, ప్రజాశాంతికి భంగం కలిగించవద్దని, విద్యాసంస్థ లకు సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిం చవద్దని సంబంధిత పోలీసు అధికారులు కౌన్సిలింగు నిర్వహించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.




# శ్రీ స్వామివారిని దర్శించుకున్న పద్మశ్రీ గ్రహీత నాగఫణిశర్మ దంపతులు





**సింహాచలం, పెన్ పవర్, జూలై 20 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో ఆదివారం ఉదయం ప్రముఖ అవధాని, భారతీయ సాహిత్య సాంప్రదాయ పరిరక్షకులు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా.మాడుగుల నాగఫణిశర్మ తన సతీమణితో కలిసి శ్రీ స్వామివారి దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు పుష్పమాలతో స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, వేద పండితులు, నాదస్వర స్వరాలతో వేద మంత్రోచ్చారణ నడుమ ఘనంగా స్వాగతం తెలిపారు. మాడుగుల నాగఫణి శర్మ దంపతులు ఆలయ కప్పస్తంభాన్ని ఆలింగనం చేసి, బేడ మండప ప్రదక్షిణ చేసి, స్వామివారి దర్శించి, ప్రత్యేక పూజులు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వీరికి వేద ఆశీర్వచనాన్ని అందించారు. తదుపరి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, స్వామివారి శేషవస్త్రంతో నాగఫణి శర్మ దంపతులను సత్కరించి, దేవస్థానం తరపున ప్రసాదం జ్ఞాపికలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి జి.వి.ఎస్.కే ప్రసాద్, అర్చక స్వాములు పాల్గొన్నారు.





## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జూలై 20 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## అరుణ్ దేవ్ ను ఘనంగా సత్కరించిన గోపాలపట్నం కళా సేవా పీఠం

అరుణ్ దేవ్ కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు అభినందన





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 20 :** జీవీఎంసీ 93వ వార్డు, నాయుడుతోటలో నివాసముంటున్న చిరంజీవి అరుణ్ దేవ్ తను నటించిన మొట్టమొదటి సినిమా "35 చిన్న కథ కాదు"లో అద్భుత నటనా కౌశల్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ బాల నటుడిగా గద్దర్ అవార్డుతో సత్కరించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజవర్గ శాసనసభ్యులు గణబాబు తన కార్యాలయంలో గోపాలపట్నం కళాసేవా పీఠం ఆధ్వర్యంలో చిరంజీవి అరుణ్ దేవ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ మన ప్రాంతీయుడైన చిరంజీవి అరుణ్ దేవ్ తను నటించిన మొట్టమొదటి సినిమాలోనే అద్భుతంగా నటించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గద్దర్ అవార్డు అందుకోవడం మనందరికీ కూడా గర్వకారణమని కొనియాడారు. ప్రస్తుతం ఏడో తరగతి చదువుతున్న అరుణ్ దేవ్ అటు నటనలోనూ ఇటు చదువులోనూ ఉన్నతంగా రాణించి అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మన ప్రాంతానికి మరింతగా పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు, గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు, అధ్యక్ష, కార్యదర్శులు గొరపల్లి బంగార్రాజు, కొంతం నూకరాజేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎంఎస్వి శ్రీనివాసరావు, ఆర్గనైజర్ కొప్పిశెట్టి వెంకట్, గౌరవ సలహాదారులు తాండ్రంగి రామారావు, మిద్ది అప్పారావు, మాజీ అధ్యక్షులు గొరకల రామదాసు, సభ్యులు నవీన్, పెద్దమల్ల, టి రామచంద్రరావు, విశ్వేశ్వరరావు, ముదపాక శివ తదితరులు పాల్గొన్నారు.

# చల్లంగి కొండలరావు మాస్టారు సేవలు మరువలేనివి

రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**చింతపల్లి పెన్ పవర్ జూలై 20:**-లంబసింగి ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పనిచేసే చల్లంగి కొండలరావు మాస్టారు సేవలు మరువలేనివని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారు శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని లంబసింగి ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పనిచేసే ఇటీవల పదవీ విరమణ చేసిన చల్లంగి కొండలరావు నివాసానికి వెళ్లి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కొండలరావు మాస్టారు విద్యార్థులకు అందించిన సేవలు మర్చిపోలేనివని ఒక తండ్రి స్థానంలో వీరి బాధ్యతలు నెరవేర్చి వృత్తికి వన్నెతెచ్చారన్నారు. అనేకమంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి జీవితంలో మంచి స్థానాల్లో స్థిరపడేందుకు కృషి చేశారన్నారు. అలాగే అంబేద్కర్ గౌతమ బుద్ధుని ఆశయాల కోసం ప్రజల్లో చైతన్య నింపుతూ ఉండడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఉద్యోగరీత్యా పదవీ విరమణ చేసినప్పటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల గిరిజన హక్కుల పట్ల ప్రజలకు ఎప్పుడు చైతన్యం కల్పించాలని గిరిజన హక్కుల పట్ల ప్రజలకు చైతన్య పరిచే ఆలోచన ఉండటం ఎంతో గొప్ప విషయం అని ఆయన కొనియాడారు. పదవీ విరమణ చేసిన కొండలరావు మాస్టారు మరియు కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఠాకూర్ వెంకటరమణ, దారిల సర్పంచ్ పాండురంగ స్వామి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మాజీ ఎంపీపీ ఉమా మహేష్, జిసిసి చింతపల్లి డివిజనల్ అధికారి బుక్కా వెంకటేష్, మేనేజర్ సుగునాదం, పాడి రామారావు, మురళి ,మహేష్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటల ఆదివాసిల మహాధర్నకు పిలుపు

- ఆదివాసిలకే 100 శాతం రిజర్వేషన్ కల్పించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి.
- సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు చేయాలి.
- పాడేరులో నేడు రేపు జరుగు మహాధర్నకు నిరుద్యోగులు తరలిరండనీ పిలుపు.
- గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర త్రినాథ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 20.** ఆదివాసిలకు వంద శాతం రిజర్వేషన్ కల్పించి ఏజెన్సీలో స్థానిక ఆదివాసిలకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ, ఆదివాసి నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 48 గంటల ఆదివాసీల మహాధర్నకు పిలుపునిచ్చిందనీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర త్రినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసిలకే వంద శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గిరిజన నిరుద్యోగ అభ్యర్థులతోనే ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ, ఆదివాసి నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాడేరు ఐటిడిఏ లో 48 గంటల మహాధర్నా కొనసాగుతుందన్నారు. ఆదివాసి స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ తో పాటు ఆదివాసీ నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో నేడు, రేపు (21, 22 తేదీలలో) జరుగు ఆదివాసిల మహాధర్నకు నిరుద్యోగులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎస్ హెచ్ఓ ఆధ్వర్యంలో పెందుర్తి పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**పెందుర్తి, పెన్ పవర్, జూలై 20 :** స్థానిక పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె.వి.సతీష్ కుమార్ స్వయంగా పాల్గొని రౌడీషీటర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లకు శాంతి భద్రతలు, న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పిస్తూ బుద్ధిగా ప్రవర్తించండని, భవిష్యత్తును బాగుచేసుకోండనే సందేశాన్ని అందించారు. రౌడీషీటర్లు చట్టానికి లోబడి, సామాజికంగా మంచిగా ప్రవర్తించాలని, అటువంటి మార్గం ఎంచుకున్న వారిని పోలీసులు ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తారని తెలిపారు. కానీ, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని కూడా హెచ్చరించారు. ప్రజల మద్దతుతోనే పోలీస్ శాఖ సమాజంలో న్యాయాన్ని నిలబెడుతుందని పేర్కొన్నారు. పోలీసులు ప్రతి ఒక్కరిని చట్టం పాటించాలనీ, శాంతియుతంగా జీవించాలనీ కోరుతోంది. మార్పు మనతో మొదలవాలన్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ నిధుల దుర్వినియోగం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోండి.



## బాధ్యత గిరిజన మహిళలు ఆవేదన

**చింతపల్లి పెన్ పవర్ జూలై 20:**-2023-24 వ్యవసాయ సంవత్సరం నాటికి రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రైతుల అభివృద్ధికి మంజూరు చేసిన డ్రాగన్ ఫ్రూట్ మొక్కల నిధులు దుర్వినియోగానికి గురయ్యాయని బలపం పంచాయతీకి చెందిన గిరిజన మహిళలు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. తడ్డపల్లి, బలపం, ఏకవలసపల్లి, కప్పగొంది గ్రామాలకు చెందిన పూజారి లింగమ్మ, కొర్ర నీలమ్మ, కోడా తిరుపతమ్మ, పలికి నర్గో తదితరులు ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ పరివర్తన కార్యక్రమం కింద ప్రభుత్వం ప్రతి గిరిజన కుటుంబానికి రూ. 1.6 లక్షల విలువైన నిధులను మంజూరు చేసి డ్రాగన్ ఫ్రూట్స్, కాఫీ, జాప్ర, బత్తాయి వంటి మొక్కలను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా జమ కాకుండా, నకిలీ లెక్కల ద్వారా అధికారులు అవినీతికి పాల్పడ్డారని, తాము తీవ్రంగాఅనుభవిస్తున్నామని వెల్లడించారు. డ్రాగన్ ఫ్రూట్ మొక్కల పంపిణీ సమయంలో ఒక్కొక్కరినుంచి రూ.200 వసూలు చేయడంతో పాటు, అదనంగా రూ.1500 నుండి రూ.2000 వరకు లంచం తీసుకున్నారని వాపోయారు. ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారుల స్పందన లేదు. మేము మగనేగా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా, వారు కేవలం ఫార్మాలిటీ కోసం సోషల్ ఆడిట్ చేసినట్టే చేసి, అసలైన దోషులను కాపాడే ప్రయత్నం చేశారు అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దంగా అవినీతి నిర్వాహకులే..!గత 10 ఏళ్లుగా అదే అధికారులు పదవుల్లో కొనసాగుతూ నిబంధనలు పక్కనపెట్టి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. బలపం పంచాయతీలో ఏ సమస్య జరిగినా అధికారులు స్పందించరని, ఇది వారి అధికార దుర్వినియోగానికి ఆసరాగా మారిందని వాపోయారు. ఇప్పటికైనా బాధ్యులను గుర్తించి విచారణ జరిపించి,

కఠిన చర్యలు తీసుకోవాలి. మేము పొందాల్సిన నష్ట పరిహారం ఇప్పించాలి. గిరిజనుల అభివృద్ధికి వచ్చిన నిధులను కొందరు ముట్టుకొని దోచుకుంటున్నారు. ఇది మాకు తీవ్ర మనోవేదన కలిగిస్తోందని బాధితులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. డ్రాగన్ ఫ్రూట్ మొక్కల నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వ్యక్తులపై విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత మహిళలు కోరుతున్నారు.

# అక్రమ కేసులతో వైయస్ఆర్సీపీని అణచి వేయలేరు

- మాజీ మంత్రి, వైయస్ఆర్సీపీ నేత అం?బటి రాంబాబు
- రేవంత్ రెడ్డికి డబ్బులు ఇచ్చి ఎమ్మెల్సీలను కొనాలని చూశారు
- చంద్రబాబును మించి క్రిమినల్ మైండ్‌సెట్ ఉన్న పొలిటీషియన్ ఎవరూ లేరు
- చంద్రబాబు హయాంలోనే మద్యం అక్రమాలు..ఆ కేసులో చంద్రబాబు బెయిల్ మీద ఉన్నారు.

**గుంటూరు: పెన్ పవర్ జూలై 20:** అక్రమ కేసులతో వైయస్ఆర్సీపీని అణచి వేయలేరని మాజీ మంత్రి, వైయస్ఆర్సీపీ నేత అం?బటి రాంబాబు మరోసారి స్పష్టం చేశారు. చంద్రబాబు, లోకేష్ కుట్రలకు కొందరు పోలీసులు వత్తాసు పలుకుతున్నారని, అలాంటి వారికి ప్రమోషన్లు ఇస్తున్నారని అంబటి మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పిచ్చి చేష్టలను చూసి జనం విస్తుపోతున్నారని అంబటి ధ్వజమెత్తారు. ఈరోజు(ఆదివారం, జూలై 20) గుంటూరు నుంచి మాట్లాడిన అంబటి.. సీఎం చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబును మించి క్రిమినల్ మైండ్‌సెట్ ఉన్న పొలిటీషియన్ రాష్ట్రంలోనే కాదు.. దేశంలోనే ఎవరూ లేరని మండిపడ్డారు.

'తడిగుడ్డతో గొంతులు కోయగల వ్యక్తి చంద్రబాబు. రేవంత్ రెడ్డికి డబ్బులు ఇచ్చి ఎమ్మెల్సీలను కొనాలని చూశారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు. చంద్రబాబు అంతటి దివాళాకోరు రాజకీయ నాయకుడు మరెవరూ లేరు. మద్యం కేసులో ఎంతమందిని అరెస్టు చేసినా లెక్క చేయం. అక్రమ కేసులతో వైయస్ఆర్సీపీని అణచి వేయలేరు. రాష్ట్ర అభివృద్ధి, తమకు సంక్షేమ పథకాలను అందిస్తారని ప్రజలు కూటమిని గెలిపించారు. కానీ రాజకీయ కక్షసాధింపులు, వైయస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలను వేధించే పని చేస్తున్నారు. చివరికి జగన్ పర్యటనలకు వెళ్తే ఆయనపై కూడా కేసులు పెడుతున్నారు. మద్యం కేసు పేరుతో ఇష్టానుసారం కేసులు పెడుతున్నారు. వైయస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీని తెచ్చింది. ప్రయివేటు వ్యక్తులకు ప్రమేయం లేకుండా చేశాం.

దీని వలన ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. ఈ పాలసీలో తప్పులేదని కేంద్ర సంస్థ సీసీఐ కూడా చెప్పింది. కానీ ఆ సీసీఐని తీర్పును కూడా కాదని అక్రమ కేసులు పెడుతున్నారు. చంద్రబాబు హయాంలోనే మద్యం అక్రమాలు జరిగాయి. ఆ కేసులో చంద్రబాబు బెయిల్ మీద ఉన్నారు. స్కిల్ కేసులో అరెస్టయి జైల్లో కూడా ఉన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై చంద్రబాబుకు ఎప్పటినుంచో కక్ష ఉంది. అందుకే మిథున్‌రెడ్డి మీద కేసు పెట్టి అరెస్టు చేశారు. చంద్రబాబు, లోకేష్ చెప్పినట్టు చేయటమే సిట్ అధికారుల పనిగా ఉంది. ఎవరిని కేసులో పెట్టమని చెబితే వారిని అరెస్టు చేస్తున్నారు.

ఇలాంటి చర్యల వలన వైయస్ఆర్సీపీని ఏమీ చేయలేరు. లేని స్కాంను ఉన్నట్లు చూపుతూ పుస్తకాలు, నవలలు రాస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ గంజాయి దొరుకుతోంది. వంద రోజుల్లో గంజాయి లేకుండా చేస్తామన్న హోంమంత్రి ఏం చేస్తున్నారు?, రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు. అవేమీ పట్టించుకోకుండా రాజకీయ వేధింపుల పనిలో ప్రభుత్వం ఉంది. చంద్రబాబు పెట్టే అక్రమ కేసులకు మేము భయపడం. అవసరమైతే కొన్నాళ్ళు జైల్లో ఉండానికైనా సిద్ధం

అసలు మద్యం కేసులో మిథున్‌రెడ్డికి ఏం సంబంధం?, ఎల్లోమీడియా రాసిందే పోలీసులు ఛార్జిషీట్, రిమాండ్ రిపోర్టుల్లో రాస్తున్నారు. చంద్రబాబు రాజకీయ పుట్టుకే స్కాంలో నుండి పుట్టాడు. డబ్బుతో ఏదైనా చేయగలని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు. వ్యవస్థలను మేనేజ్ చేయట, చీకట్లో కాళ్లు పట్టుకోవటంలో చంద్రబాబును మించిన వారు దేశంలోనే లేరు. రేవంత్ రెడ్డికి డబ్బులు ఇచ్చి ఎమ్మెల్సీలను కొనాలని చూసిన వ్యక్తి చంద్రబాబు. అలాంటి వ్యక్తి ఇప్పుడు రాజకీయ మలినాలను తొలగిస్తానంటూ కబుర్లు చెప్తున్నారు. చంద్రబాబు అనుమతి ఇచ్చిన డిస్టలరీ నుండే గత ప్రభుత్వం మద్యం కొనుగోలు చేసింది. అక్రమ కేసులతో మమ్మల్ని భయపెట్టలేరు. చంద్రబాబు పెట్టిస్తున్న ఏ ఒక్క కేసు కూడా నిలపడదు' అని అంబటి స్పష్టం చేశారు.

# మిథున్ రెడ్డి అరెస్టు నియంతృత్వానికి పరాకాష్ట

**వైయస్ఆర్సీపీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిరసన**

**అనంతపురం: పెన్ పవర్ జూలై 20:** ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు కూటమి ప్రభుత్వ నియంతృత్వానికి పరాకాష్ట అని వైయస్ఆర్సీపీ యువజన, విద్యార్థి విభాగం నాయకులు మండిపడ్డారు. మిథున్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ ఆదివారం గుంతకల్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు వై. వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ మాట్లాడుతూ..వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ కావాలనే కక్ష సాధింపు ధోరణితో నిన్నటి రోజున అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయకపోగా కేవలం ప్రశ్నిస్తున్నారనేటువంటి నేపముతో వైయస్ఆర్సీపీ నాయకుల పైన కార్యకర్తల పైన అక్రమ అరెస్టులు చేస్తూ దాడులు చేస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రచించినటువంటి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి నారా లోకేష్ ప్రవేశపెట్టినటువంటి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు అన్నారు.

వైయస్ జగన్ పరిపాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు తప్ప ఇలా కక్ష సాధింపు దూరంలో చేయలేదన్నారు. కూటమి నాయకులు అధికారులను అడ్డం పెట్టుకొని తప్పుడు ఆరోపణలు చేస్తూ వైయస్ జగన్ చుట్టూ ఉన్నటువంటి నాయకులను టార్గెట్ చేస్తూ ఎలాంటి ఆధారాలు లేకున్నప్పటికీ కావాలనే వారిపైన అక్రమ అరెస్టులు చేయటం నియంతృత్వానికి పరాకాష్ట అన్నారు.

వైయస్ఆర్సీపీ అధికారంలో చేపట్టిన తర్వాత మద్యపానాన్ని నియంత్రిస్తూ ఒక పద్ధతిలో ప్రభుత్వమే మద్యం నడిపే విధంగా ఆన్లైన్ పద్ధతిలో ప్రభుత్వానికి లాభం వచ్చే విధంగా చేశారన్నారు.

ప్రభుత్వమే మద్యం నడిపినప్పుడు అవినీతి ఏ విధంగా జరుగుతుందని ప్రశ్నించారు.

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మద్యపానాన్ని ఇష్టానుసారంగా నియంత్రణలు లేకుండా పాఠశాలల వద్ద దేవస్థానాలు వద్ద ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నిత్యం మద్యం దొరికే విధంగా మద్యపాన రాష్ట్రంగా కూటమి ప్రభుత్వం చేసిందన్నారు. వైయస్ఆర్సీపీ 2019 నుంచి 2024 సంవత్సరంలో ఒక్కటంటే ఒక్కటి నూతనంగా మద్యం కంపెనీలకు పర్మిషన్లు ఇవ్వలేదన్నారు. ఏపీలో ఉన్న లిక్కర్ డిస్టిలరీలకు పర్మిషన్ ఇచ్చింది చంద్రబాబే డీస్లరీలు అన్ని బాబు బినామీలవే. బాబు బినామీల డీస్లరీల్లో జగన్ అవినీతి ఎలా చేస్తాడు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వైయస్ఆర్సీపీ నాయకులను, కార్యకర్తలను అక్రమ కేసులు పేరుతో బెదిరించాలని చూస్తుందన్నారు.

ఇలాంటి అక్రమ కేసులకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నాయకులు కార్యకర్తలు భయపడే ప్రసక్తి లేదన్నారు.

ఈ అక్రమ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి గారు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు.

కూటమి ప్రభుత్వం నాయకులు రాష్ట్రంలో సంక్షేమ పథకాల పైన అభివృద్ధి పైన ప్రజలకు ఇచ్చినటువంటి హామీలపైన శ్రద్ధ పెట్టాలని కక్ష సాధింపు ధోరణిలు మానుకోవాలని అన్నారు.

కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని రాబోవు రోజుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. వచ్చినప్పుడు ఎవరైతే కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు వారందరికీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ యువజన విభాగం జిల్లా కమిటీ సభ్యుడు సాయి సునీల్, విద్యార్థి విభాగం గుంతకల్ నియోజవర్గ అధ్యక్షుడు నక్క నాగప్ప, బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు రంగనాయకులు, ఎస్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు కొనకొండ్ల అంజి,ఐటి వింగ్ నియోజవర్గ అధ్యక్షుడు సూర్య రెడ్డి, వైయస్ఆర్సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు శివ, కార్యదర్శి సూర్య, వాలంటీర్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు పవన్ కుమార్, యువజన విభాగం గుంతకల్ పట్టణ,మండల అధ్యక్షుడు బోయ మనోజ్ కుమార్, శాంతా నాయుడు,పట్టణ ఉపాధ్యక్షులు కురుబా లింగ, ప్రశాంత్, మండల ఉపాధ్యక్షుడు గోవిందు, కార్యదర్శులు చిన్న,రాఖి, జాఫర్,

విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు మణికంఠ, నాయకులు కేశవ,పవన్, ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు రంగస్వామి, ఐటి.విభాగం పట్టణ అధ్యక్షుడు దాదా ఖలందర్, మైనార్టీ విభాగం పట్టణ ఉపాధ్యక్షులు దాదు, మైనార్టీ నాయకులు జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

# హోంమంత్రి అనిత పర్యటనను అడ్డుకుంటాం

- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల అల్టిమేటం
- కూటమి ప్రభుత్వంలో దళితులు, గిరిజనులకు రక్షణ కరువు
- సామూహిక లైంగిక దాడికి గురైన బాలికకు న్యాయం చేయాలి
- బిడ్డకు జన్మనిచ్చిన బాలికను పరామర్శించేందుకు అనుమతివ్వరా?
- హత్యకు గురైన గిరిజన విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలి
- దళితులకు అన్యాయం జరిగినా పట్టించుకోని ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బండారు శ్రావణి
- అనంతపురం సర్వజనాస్పత్రి ఎదుట వైయస్ఆర్సీపీ నేతల ఆందోళన
- అడ్డుకున్న పోలీసులు.. వైయస్ఆర్సీపీ నేతల అరెస్ట్

**అనంతపురం : పెన్ పవర్ జూలై 20:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని ఏడుగుర్రాలపల్లిలో సామూహిక లైంగిక దాడికి గురైన దళిత బాలికను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సోమవారం శ్రీసత్యసాయి జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర హోంమంత్రి అనితను అడ్డుకుంటామని హెచ్చరించారు. రామగిరి మండలంలోని ఏడుగుర్రాలపల్లిలో సామూహిక లైంగిక దాడికి గురైన దళిత బాలిక మూడు రోజుల క్రితం అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అధికార యంత్రాంగం గోప్యంగా ఉంచగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, మహిళా విభాగం నేతలు అనంతపురం సర్వజనాస్పత్రిలో బాలికను పరామర్శించేందుకు వెళ్లారు. అయితే పోలీసులు అడ్డుకోవడంతో ఆస్పత్రి ఎదుటే వారు ఆందోళన చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రానికి హోంమంత్రిగా ఉన్న అనిత దళితురాలై ఉన్నా తమ వర్గానికి న్యాయం జరగడం లేదని అన్నారు. ఇటీవల మహిళా కమిషన్ చైర్‌పర్సన్ జిల్లాకు వచ్చి వెళ్లినా దళిత బాలికకు న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడు ఆ బాలిక మగబిడ్డకు జన్మనిచ్చిందని పేర్కొన్నారు. తల్లీబిడ్డ సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలన్నారు. బాధిత బాలికను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అడ్డుకోవడం దారుణమన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? ఆటవిక రాజ్యంలో ఉన్నామా? అంటూ ధ్వజమెత్తారు. అలాగే అనంతపురంలో ఇంటర్ చదువుతున్న గిరిజన విద్యార్థిని తన్మయిని హత్య చేసినా ఆ కుటుంబాన్ని ఆదుకున్న దాఖలా లేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఎంఎస్ రాజు, బండారు శ్రావణి ఎమ్మెల్యేలుగా గెలిచినా దళితుల సంక్షేమం గురించి ఆలోచించడం లేదన్నారు. దళిత సంఘాల ద్వారా రాజకీయంగా ఎదిగిన ఎంఎస్ రాజు అదే దళితులకు అన్యాయం జరుగుతుంటే నోరుమెదపట్లేదని మండిపడ్డారు. ఏడుగుర్రాలపల్లిలో దారుణ ఘటన జరిగితే బాధిత బాలికను పరామర్శించే ఓపిక హోం మంత్రి అనితకి లేదా? అని ప్రశ్నించారు. సోమవారం మడకశిర పర్యటనకు వస్తున్న హోంమంత్రిని అడ్డుకుంటామని అల్టిమేటం జారీ చేశారు. బాధితుల తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కాగా ఆందోళన చేస్తున్న నాయకులను టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఆందోళనలో వైయస్ఆర్సీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌బాబు నాయక్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పసులూరి ఓబులేసు, మహిళా విభాగం అనంతపురం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ, యువజన విభాగం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస దత్త, నగర ఉపాధ్యక్షుడు ఉదయ్, నగర కార్యదర్శి మైను, శింగనమల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు, నార్పల మండలం దుర్గం సర్పంచ్ సాకే రామాంజినేయులు, మాజీ పట్టణ అధ్యక్షుడు సాకే శివశంకర్, బుక్కరాయసముద్రం సర్పంచ్ పార్వతి, రాప్తాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆలమూరు ఓబులేసు, రాంబాబు, మారుతి, జయరాం, నాగేంద్ర, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అవసరాలకు అనుగుణంగా డ్రైనేజ్‌ని ఆధునికరించండి

### టిడిపి నేతలు వినతి



**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై, 20**

భట్టిప్రోలు మండల పరిధిలోని కనగాల అప్ ల్యాండ్ రైతుల అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ కాలువను ఆధునికరించాలని భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే మా గ్రామంలో విన్నవించారు. ఆదివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఆనందబాబును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసిన టిడిపి శ్రేణులు ఆయనకు పలు విషయాలను వివరించారు.కనగాల అప్లాండ్ భట్టిప్రోలు నుంచి గూడవల్లి గంగోలు వరకు మూడు కిలోమీటర్ల పరిధి ఉన్నదని ఈ మురుగు కాలువ తూటి కాడ గుర్రపు డెక్క ఆకుతో పెన వేసుకుపోయి ఉన్నదని,దీని కారణంగా గతంలో వరి పొలాలు నీట ముంపు గురయ్యాయని ఆయనకు తెలిపారు. ఈ మురుగు కాల్వ ఆయకట్టు మూడు వేల ఎకరాల మాగాణి భూమి నీటిముంపు గురికాకుండా ఎప్పటి కప్పుడు మురుగు నీరు దిగువకు వెళ్ళిపోయే విధంగా తూటికాడను తొలగించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ ఎడ్ల జయశీలరావు,టిడిపి నాయకులు అంజిబాబు,డొక్కు శ్రీనివాసరావు,వంగర వీరయ్య,కంభం సుధీర్,వేల్పూరి వెంకట్రావు,కొన్నిపాటి లోకానంద్,ఇర్ఫాన్ బేగ్,కుంచే వెంకటేశ్వరరావు తదితరులున్నారు. ఎమ్మెల్యే ఆనందబాబు టిడిపి శ్రేణులు తెలిపిన వివరాలను ఆలకించిన ఆయన రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునే విధంగా అధికారులకు సూచిస్తామన్నారు. పార్టీ రూపొందించిన సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి తెలియపరచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

## వైసీపీనాయకులు, ముఖ్యంగా విడుదల రజినికి ప్రత్తిపాటి పుల్లారావును విమర్శించే అర్హత లేదు

### టిడిపి ఎస్సీ సెల్ నాయకులు లెనిన్ బాబు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 20:**

పట్టణంలోని ప్రత్తిపాటి గెస్ట్ హౌస్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్సీ సెల్ నాయకులు లెనిన్ బాబు మాట్లాడారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ముఖ్యంగా విడుదల రజనీకి ప్రత్తిపాటి పుల్లారావును విమర్శించే అర్హత లేదని ఆయన స్పష్టం చేశారు. ఒక కార్యకర్తగా కూడా విడుదల రజని చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీలో పనిచేయలేదని, అటువంటి అర్హత లేని , ప్రత్తిపాటి పుల్లారావు రాజకీయ భిక్ష వలన, మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా చేసి అభివృద్ధి చేస్తే, వెన్నుపోటు పొడిచారని లెనిన్ బాబు ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు తమ దళిత వార్డుల్లో ఆమె ఎందుకు తిరగలేదని, తమ వార్డుల్లో తిరగడానికి ఆమెకు భయమేసిందని ఆయన ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ నాయకులు 12వ వార్డులో గానీ, మిగతా వార్డుల్లో గానీ ఎలాంటి పనులు చేయలేదని, నాయకులు పట్టించుకోలేదని, కాలువలు గానీ, రోడ్లు గానీ వేయలేదని ఆయన విమర్శించారు. ప్రత్తిపాటి పుల్లారావు వచ్చిన తర్వాత నుంచి చిలకలూరిపేటలో రోడ్లు, కాలువలు, సంక్షేమ పథకాలు, ప్రజల సమస్యలు అన్నింటికీ అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తున్నారని లెనిన్ బాబు పేర్కొన్నారు. విడుదల రజని ఏ రోజైనా వార్డుల్లోకి వచ్చి ప్రజల సమస్యలను తీర్చారా అని ఆయన సవాల్ విసిరారు.

## గిలకలదిండి మెరైన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 20**

కోస్టల్ సెక్యూరిటీ ఇంచార్జి డిఐజి విశాఖపట్నం గోపినాధ్ జట్టి ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడషనల్ ఎస్పీ కోస్టల్ సెక్యూరిటీ జి.భీమా రామ మధుసుధన రావు పర్యవేక్షణలో గిలకలదిండి తుఫాన్ షెల్టర్ ప్రాంగణం నందు గిలకలదిండి మెరైన్ పోలీస్ ఆధ్వర్యంలో విజయవాడ సెంటినీ హాస్పిటల్ చే గ్రామమునందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ఉచిత వైద్య శిబిరమునకు గిలకలదిండి, గారలదిబ్బ, బందరు కోట గ్రామాలకు చెందిన సుమారు 140 మందికి ఉచితంగా బీపీ షుగర్ పరీక్షలు, గుండెకు సంబంధించి ఈసీజీ 2డి ఎకో పరీక్షలు ఉచితం గా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి గిలకలదిండి ఇంచార్జి వాటపల్లి రమేష్ , సెంటినీ హాస్పిటల్ వారి వైద్య బృందం మరియు గిలకలదిండి ఇన్స్పెక్టర్ కే.వంశీకృష్ణ, ఎస్ఐలు వి.జె.చంద్ర బోస్, పరింకాయల.మురళి కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# చల్లా వారి దేవర కొలుపులకు హాజరైన ఇంటూరి









**కందుకూరు పెన్ పవర్, జూలై 20**

మండలంలోని ఓగూరు గ్రామంలో జరిగిన చల్లా వారి దేవర కొలుపుల కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు భోగినేని వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్లు, చల్లా హరిబాబు, చల్లా మనోజ్, రాయపాటి శ్రీనివాసరావు, పచ్చవ తిరుపతి స్వామి, చల్లా మోహన్, బత్తిన కోటేశ్వరరావు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మిథున్ రెడ్డి అరెస్టు రాజకీయ కక్ష సాధింపే

### -బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్, జూలై 20**

మిథున్ రెడ్డి అరెస్ట్, పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్టులు లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్టులు చేస్తున్నారు ఇది ముమ్మాటికి రాజకీయ కక్ష సాధింపే నని మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. ఇది ఇంకా కొనసాగితే ఏ మాత్రం సహించబోము అని అన్నారు.ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతాం అని అన్నారు.కూటమి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలు తారాస్థాయికి చేరుతున్నాయి, వ్యక్తులను ముందుగానే టార్గెట్ చేసుకుని లేనిపోని ఆరోపణలతో పచ్చ మీడియాలో రాయిస్తారు అని అన్నారు. ఆ తర్వాత అతనే మాస్టర్ మైండ్ అంటూ చుట్టూ కథ అల్లుతారు, దానికి అనుగుణంగా కొంతమంది వద్ద భయపెట్టి స్టేట్మెంట్లు తీసుకుంటున్నారు అని అన్నారు. అలా ఇరికించి జైల్లో వేసే ప్రయత్నాలు చేస్తున్నారు,దానిలో భాగంగానే ఎంపీ మిథున్ రెడ్డి పై కేసు నమోదు చేశారు అని అన్నారు. అవినీతి జరిగిందా లేదా అనేది ప్రజలకు తెలుసు ప్రభుత్వ ఆధ్వర్యంలో షాపులు నడిస్తే ఇక అవినీతి ఎక్కడ నుంచి వస్తుంది? ఏమీ లేని కేసులో ఇప్పుడు అందర్నీ అరెస్టులు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు. జగన్ చుట్టూ ఉన్న వారందరినీ అరెస్ట్ చేసి భయపెట్టాలని చూస్తున్నారు అని అన్నారు. నిజాలు నిధానంగానైనా బయటకు రాక మానదు, త్వరలోనే ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారు అని మధుసూదన్ యాదవ్ అన్నారు.

# వీ బైలు గ్రామంలో తొలి అడుగు కార్యక్రమం

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 20**

మండలంలోని వీ బైలు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు సూచనల మేరకు వి బైలు మాజీ సర్పంచ్ సారె వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరించారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# నేడే ఉచిత నేత్ర వైద్య శిబిరం

### శాంతి రామ్ వైద్యశాల సౌజన్యంతో

### విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరులో ని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సోమవారం నాడు నంద్యాల శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల సౌజన్యం తో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి రవీంద్రానాథరెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిరానికి కంటి వైద్యం కోసం వచ్చే వారు ఆధార్ కార్డు , ఈఎచ్ ఎస్ కార్డు వెంట తీసుకొని రావాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు , వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శేషగిరిరావు మరణం పార్టీకి తీరని లోటు : ప్రత్తిపాటి

### పిన్నెల్లి సోదరుల ఫ్యాక్షన్ రాజకీయాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి శేషగిరిరావు : ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 20**

టీడీపీ సీనియర్ నాయకుడు, నంబూరి శేషగిరిరావు మరణవార్త ఆవేదనకు గురిచేసింది. తెలుగుదేశం పార్టీ నిబద్ధత కలిగిన నిజాయతీపరుడైన ఒక మంచి నాయకుడిని కోల్పోయింది. ఆయన మరణం నిజంగా పార్టీకి తీరనిలోటు. శేషగిరిరావు తొలినుంచీ ధైర్యసాహసాలతో పార్టీకోసం పనిచేశారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ అప్పటి వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొన్నారు. పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈ.వీ.ఎమ్ లు పగులగొట్టి వీరంగం వేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ప్రశ్నించి, టీడీపీ కేడర్లో కొత్త ఉత్సాహం నింపిన నాయకుడు. మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి సోదరులు సాగించిన ఫ్యాక్షన్ రాజకీయాలను ధైర్యంగా ఎదిరించిన ధీశాలి శేషగిరిరావు. అటువంటి నాయకుడు అకాలమరణం చెందడం నిజంగా బాధాకరం. ఆయన ఆత్మకు శాంతికలగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. శేషగిరిరావు కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు

**బల్లికురవ పెన్ పవర్ జులై 20**

నేడు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌ! శ్రీ గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) ఉదయం 9:00గం!లకు ఒంగోలు నియోజకవర్గం, ఒంగోలు మున్సిపాలిటీ పరిధిలోని 36వ డివిజన్ లో - సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం - 36వ డివిజన్ - ఒంగోలు నగరం లొ పాల్గొనేదరు అని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంకు కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# సీయం బాబుది
# కక్షపూరిత రాజకీయాలు

లిక్కర్ స్కాం పేరుతో అక్రమ అరెస్ట్ లు

ఎంపి మిథున్ రెడ్డి అరెస్ట్ అన్యాయం

మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాం

కక్షపూరిత రాజకీయాలు ఎల్లకాలం సాగవు

కూటమి అరాచకాలపై కామిరెడ్డి ఆగ్రహం



**పెళ్లకూరు,పెన్ పవర్, జూలై 20**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినప్పటి నుంచి సీయం చంద్రబాబు కపాలన సాగిస్తూ కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్,వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టుచేయడంపై కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ అనేది వట్టి అభూతకల్పనని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బలహీనపరిచి నిర్వీర్యం చేయాలన్న కుట్రలతో చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్ వైఎస్సార్సీపీ నేత లపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతు న్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ మిథున్రెడ్డి ఎంతో సౌమ్యుడని, వైఎస్ జగన్మోహన్రెడ్డికి అత్యంత సన్నిహితుడని, ఆయన్ని అరెస్ట్ చేస్తే జగన్ ను దెబ్బతీయొచ్చు నన్న దురాలోచనతో అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఇప్పటి వరకు మద్యం అక్రమ కేసులో అరెస్ట్ చేసిన తమ పార్టీ నేతలపై ఎలాంటి ఆధారాలూ లేవన్నారు. అయినా వారిని అక్రమంగా అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టడం కూటమి అరాచకపాలనకు నిదర్శనమన్నారు. ఇవన్నీ మంత్రి లోకేశ్ డైరెక్షన్లో జరుగుతున్న అక్రమ అరెస్ట్ లు అన్నారు. జగనన్న పర్యటనలపై ఎన్ని ఆంక్షలు విధించినా.. ప్రజాప్రభంజనాన్ని కూటమి సర్కారు ఆపలేక పోతోందని పేర్కొన్నారు. అందుకే కుట్రపూరితంగా బలహీనపర్చాలని చూస్తోందని విమర్శించారు. కూటమిపై ప్రజా తిరుగుబాటు మొదలవుతుందని హెచ్చరించారు. అక్రమ అరెస్టులకు తమ పార్టీ నేతలె వరూ భయపడరని స్పష్టం చేశారు. అరెస్టయిన నేతలందరూ కడిగిన ముత్యాల్లా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## రియల్ ఎస్టేట్ వ్యాపారి చేతివాటం కట్టించుకున్న డబ్బులు ఇవ్వకపోవడంతో
## ఎస్పీకి ఫిర్యాదు చేస్తాను అనడంతో డబ్బులు ఇచ్చిన వ్యాపారి



**కావలి పెన్ పవర్ జూలై 20**

కావలి పట్టణంలో ప్రముఖ రాజకీయ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి తక్కువ సమయంలో ఇలాంటి మోసాలకు ఒడిగట్టి కోట్ల రూపాయల ఆక్రమా అర్జించిన విషయం కావలి పట్టణ మరియు నియోజకవర్గ రాష్ట్రస్థాయిలో అందరికీ తెలిసిన విషయమే. కావలి పట్టణంలో ఆర్యవైశు ్యలైన తండ్రి, కొడుకుల దగ్గర ప్లాట్లకు అడ్వాన్స్ అని 10 లక్షల రూపాయలు తీసుకున్నారు. అనంతరం ఆ ప్లాట్లు మోసకరమై అయినవి అని తెలుసుకొని గ్రహించి విషయం ఆ రియల్టర్ దగ్గరకు వెళ్లి అడిగినప్పుడల్లా ఏదో ఒక సాకు చెప్పి పంపించడం జరిగింది. అయితే వాళ్లు విసిగి వేసారి చివరకు సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ కి ఫిర్యాదు చేస్తామని అనడంతో తిరిగి వారి 10 లక్షలు ఇచ్చినట్లు సమాచారం.కావలి పట్టడం మరియు నియోజకవర్గ రాష్ట్రస్థాయిలో ఎవరైనా ఇలాంటి మోసాలు కి పాల్పడి డబ్బులు ఇవ్వకపోతే ఉన్నత అధికారులకు సమాచారం అందించి ఫిర్యాదులు చేయవలసిందిగా ఉన్నత అధికారులు ఆదేశాలు పంపినట్లు సమాచారం. పంపించినట్లు కావలి పట్టణ ప్రజలు పలు కోడలి ప్రాంతాల్లో చర్చించుకోవడం విశేషం. ఏది ఏమైనప్పటికీ బాధితులు అయితే పోలీసు ఉన్నత అధికారులు సంప్రదిస్తే న్యాయం జరుగుతుందని ప్రజలు, ప్రతిపక్షాలు ఒకరితో ఒకరు చర్చించుకోవడం విశేషం.

# నాయుడుపేటకు ప్రభుత్వాసుపత్రులో డయాలసిస్
# సౌకర్యం కల్పించండి -లాయర్ పార్థసారధి రెడ్డి

**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 20**


నాయుడుపేటకు చుట్టుపక్కల మండలాల్లో ఉన్న సుమారు 700 పైగా డయాలసిస్ పేషెంట్ల దూరప్రాంతాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆ అవసరం లేకుండా నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ (రక్త మార్పిడి)సౌకర్యం కల్పించాలని వైద్య ఆరోగ్య మరియు కుటుంబ శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ కు లేఖ రాసినట్లు నాయుడుపేట మాజీ బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు లాయర్ వెందోటి.పార్థసారధి రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన ఈ లేఖకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో లక్ష మందికి పైగా జనాభా ఉన్నారని వీరే కాకుండా చుట్టుపక్కల కంపెనీలలో పని చేసేందుకు చుట్టుపక్కల పల్లె నుంచి సుదూర ప్రాంతాల నుంచి వచ్చినవారు 40 వేలకు పైగా ఉన్నారని వీరందరి



సౌకర్యార్థం ఈ మధ్యనే నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరిచారని కానీ అందులో డయాలసిస్ సంబంధించిన విభాగం లేకపోవడంతో వ్యాధిగ్రస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.

నాయుడుపేట చుట్టుపక్కల మండలాలైన ఓజీలి,చిట్టమూరు, దొరవారిసత్రం, పెళ్లకూరు, సూళ్లూరుపేట,తడ మండలాల నుంచి నెల్లూరు, తిరుపతి,చెన్నై లకు వెళ్లాలంటే వంద కిలోమీటర్లలకు పైగా వెళ్ళవలసిన పరిస్థితి ఉందని పేదవాళ్లకు దీని భరించే స్తోమత లేక చెప్పరా అని అగసాట్లు పడుతున్నారని ఒక్కో మండలంలో సగటున 30 నుంచి 60 మంది వరకు బాధితులు ఉన్నారని నాయుడుపేట వీటన్నిటికీ కేంద్ర ప్రాంతమని ప్రజల సమస్యలను రోగుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని వారిపై దయతో నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు ఈ సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు తెలియజేశారు.

## అనుమానాస్పద స్థితిలో
## చెరువులో తేలిన యువకుని శవం



**పలమనేరు పెన్ పవర్ జులై 20**

గంగవరం మండల కేంద్రంలోని సాయిగార్డెన్ సిటీ వెనుక నున్న కొత్తకుంట చెరువులో ఆదివారం అనుమానాస్పద స్థితిలో యువకుని శవం బయటపడింది.స్థానికుల సమాచారం మేరకు ..గంగవరం గ్రామానికి చెందిన యువకుడు సుధాకర్ మూడు రోజుల క్రితం గంగవరం ఫ్లై ఓవర్ వద్ద జరిగిన ఓ విందులో పాల్గొన్న అనంతరం తన ద్విచక్రవాహనంపై ఇక్కడకు వచ్చి అదృశ్యమైనట్లు ప్రాథమిక సమాచారం. చెరువు గట్టుపై యువకుని పాదరక్షలు, ద్విచక్ర వాహనం ఉండడంతో యువకుడు సుధాకర్ దేనని తెలుస్తోంది.కాగా యువకుని మృతికి గల కారణాలు పోలీసుల విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆర్థిక సాయం అందజేత
## వైయస్సార్సీపి యువత ఆధ్వర్యంలో....



**సీతారాంపురం పెన్ పవర్డజూలై 20**

సీతారాంపురం గ్రామానికి సుపరిచితుడైన బస్టాండ్ సెంటర్లో బార్బర్ షాప్ నిర్వాహకుడు సుబ్రహ్మణ్యం (ఒక్కా) అనారోగ్యానికి గురై కంటి చూపు కోల్పోవడంతో తన వృత్తికి దూరమై ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా ఇది గమనించిన వైఎస్ఆర్సిపి యువత ఆదివారం పరామర్శించడానికి వెళ్లి అతనికి 36వేల నగదు అందజేశారు సుబ్రహ్మణ్యం (ఒక్కా) త్వరగా కోలుకోవాలని వారందరూ ఆకాంక్షించారు. ఈ విధంగా జరగడం ఎంతో బాధాకరంగా ఉందని మండల వైయస్సార్సీపీ యువత ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీతారాంపురంమండలమాజీ మండల ఉపాధ్యక్షుడు తిరుపతయ్య. యూత్ మండల అధ్యక్షుడు కనుమర్లపూడి పవన్ కుమార్ మరియు నాయకులు ఆరేళ్ల కాశి . ఈగల రఘు. అహ్మద్ బాబు.. తన సన్నిహితులు అందరూ పాల్గొన్నారు.

## షటిల్ బ్యాట్మెంటన్ జిల్లా స్థాయి పోటీల్లో
## సత్తా చాటిన గూడూరు చిన్నారులు




**గూడూరు, పెన్ పవర్, జూలై 20:**

గూడూరు రోషన్ అకాడమీ క్రీడాకారులు నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటారు.అండర్ 13,15,19 విభాగాల్లో ఈ పోటీలను నిర్వహించారు.అండర్ 17 బాయ్స్ డబుల్స్ విభాగంలో షాహిద్,టోనీ విన్నర్స్ గా నిలిచారు.

అలాగే అండర్ 15 బాయ్స్ డబుల్ విభాగంలో షోయబ్,సూర్య విన్నర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా రోషన్ అకాడమీ వ్యవస్థాపకుడు కోచ్ హర్షవర్ధన్ మాట్లాడుతూ తమ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు జిల్లా స్థాయి లో విజేతలు గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా స్థాయిలో రాణించడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు.

## గూడూరు లో ఆగస్టు
# 31న టీచర్స్ క్రికెట్ లీగ్

**గూడూరు,పెన్ పవర్,జూలై 20:**

గూడూరు లోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 6వ టీచర్స్ క్రికెట్ లీగ్ (టిసిఎల్ )-2025 టోర్నమెంట్ సన్నాహక సమావేశం, నేడు ఉదయం ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో జరిగింది. సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ అధ్యక్షతన, వివిధ జట్ల ప్రతినిధులు పాల్గొని, టోర్నమెంట్ నిర్వహణపై కీలక అంశాలు చర్చించారు. టోర్నమెంట్ తేదీలు 31-08-2025 నుండి 02-09-2025 వరకు నిర్ణయించారు. జట్లు తమ 15 మంది సభ్యుల జాబితా, టీ-షర్ట్ సైజులు 27-07-2025లోపు సమర్పించాలని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పీడీ కరీముల్లా, జట్ల ప్రతినిధులు మురళి సింగ్, బాబర్, రఫీ, బాలాజీ రాజు, చెంచు కృష్ణ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ అధ్యక్షులుగా తుమ్మూరు శ్రీనివాసరెడ్డి నియామకం



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 20**

పల్నాడు జిల్లా నరసరావుపేట నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా తుమ్మూరు శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైనట్లు రాష్ట్ర నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ శ్యామల జై కోటిరెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ ఆదేశాల మేరకు శ్రీనివాస్ రెడ్డికి పల్నాడు జిల్లా చైర్మన్గా నియమించినట్లు నియామక పత్రాన్ని శ్రీనివాస్ రెడ్డికి అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన పల్నాడు జిల్లాలో పౌర హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని, త్వరలో మండలాలలో కమిటీ కన్వీనర్లుగా కులాల, మతాలు అతీతంగా ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసి బాధ్యతలు అప్పుజెప్పినందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఈ నెల 21వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు**



**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 20:**

ఈ నెల 21వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారిల కె. చంద్రశేఖర రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు డిఆర్ఓ తెలిపారు ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని డిఆర్ఓ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా డిఆర్ఓ కోరారు.

## బాపట్ల 20వ వార్డు భీమావారి పాలెం లో వేగంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**బీజేపీ బాపట్ల పట్టణ మాజీ అధ్యక్షులు మామిడి రమేష్ కు కరపత్రం అందజేస్తున్న సాధికార కమిటీ సభ్యులు**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 20**

కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకొని అభివృద్ధిలో మేమున్నామంటూ గడపగడపకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశానుసారం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపు మేరకు బాపట్ల 20వ వార్డు భీమవారిపాలెంలో తెలుగుదేశం పార్టీ సాధికారక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ వార్డు సమస్యలను తెలుసుకుంటూ సమస్యలపై తక్షణం స్పందిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం దిగ్విజయంగా నడుపుతున్న సాధికారిక కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జిట్టా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు దేగల వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అందెల మల్లేశ్వరరావు (మల్లి), పాల్గొన్నారు.



# పోలీస్ డ్రోన్ కెమెరాకు చిక్కిన పేకాట స్థావరం

### పారిపోతున్న పేకాట రాయుళ్లను డ్రోన్ ద్వారా వెంబడించి పట్టుకున్న ఇంకొల్లు పోలీసులు

### 10 మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

### రూ.12100/- నగదు, 9 సెల్ ఫోన్ లు, 4 ద్విచక్ర వాహనాలు సీజ్





**ఇంకొల్లు,పెన్ పవర్,జులై 20**

అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. పేకాట, ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలను డ్రోన్ లను వినియోగించి గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇంకొల్లు ఎస్ఐ సురేష్ ఆదివారం డ్రోన్ లను వినియోగించి ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగవరం గ్రామ పొలాలలో కొందరు పేకాట ఆడుతున్నారని గుర్తించారు. అంతట తన సిబ్బందితో ఎస్ఐ వేగంగా ఆ ప్రదేశానికి చేరుకుంటుండగా, పోలీసులరాకను పసిగట్టిన పేకాట రాయుళ్ళు అక్కడ నుండి తలో దిక్కున పారిపోవడం ప్రారంభించారు. పారిపోతున్న వారు ఎటు వెళుతున్నారో డ్రోన్ సహాయంతో గుర్తించిన ఎస్ఐ వారి సిబ్బంది ద్వారా వెమ్మడించి అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.12100/- నగదు, 9 సెల్ ఫోన్ లు సీజ్ చేసినారు. పేకాట స్థావరం వద్ద ఉన్న 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

## పెడన టౌన్ 4వ వార్డ్ లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్



**మచిలీపట్నం ( పెన్ పవర్) జులై 20**

గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదాఅని అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు, రోడ్లు, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలును ప్రజలకు వివరించి, వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులుకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు బూత్ యూనిట్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.



## పదిమందికి మేలు చేసే వ్యక్తి ఉప్పాల రాము...

**ఉన్నతమైన విలువలతో కూడిన రాజకీయాలు చేయటం ఉప్పాల రాము నైజం: తుమ్మ శ్రీనివాసరావు...**



**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 20:**

రాజకీయంగా ఏ పార్టీలో ఉన్నా రౌడి రాజకీయం, గ్రూపు రాజకీయం, చిల్లర రాజకీయం చేసిన చరిత్ర ఉప్పాల వంశంలోనే లేదు. ఉప్పాల రామ్ ప్రసాద్ దగ్గర నుంచి ఇప్పుడు ఉప్పాల హారిక వరకు ఇటువంటి చరిత్రే లేదు.. రాజకీయాల్లో ఎప్పటి నుంచో ఉన్నా కూడా ఏ నాడు మాట తప్పకుండా సంస్కారవంతమైన రాజకీయాలు చేస్తున్నారు. ఉప్పాల రాము మాట ఇచ్చారు అంటే ఆ పని అయ్యే వరకు పేద ప్రజలకు న్యాయం చేకూర్చే వరకు అలుపు ఎరుగని నేత ఉప్పాల రాము. వాళ్ళు సంపాదించినది పది మందికి పెట్టారు.. పది మంది వాళ్ల దగ్గర నుంచి దోచుకున్నారు కానీ వాళ్ళు ఏ నాడు ఒక రూపాయి కూడా ఒకరి దగ్గర తిన్నా దాఖలాలు లేవు. అటువంటి వ్యక్తులు మీద దాడి చెయ్యటం అనేది అత్యంత దౌర్భాగ్యమైన చర్య దీనిని పార్టీలకు అతీతంగా కండించాలి... ఉప్పాల కుటుంబం మీద దాడి చేయటం అనేది అత్యంత నీచమైన చర్య... ఉప్పాల వాళ్ళు పార్టీలో ఉన్నా.., వ్యక్తిగతం గా వాళ్ళు ఏంటో ఈ జిల్లాలో అందరికీ తెలుసు. మరి అలాంటి హారిక గారి మీద దాడి చెయ్యటం అంటే నిజంగా స్వామ్యంగా రాజకీయాలు చేసే వాళ్లను రాజకీయాల నుంచి దూరం చెయ్యటమే అవుతుంది. ఇటువంటి చర్యలని ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు, రాజకీయాలకు అతీతంగా నాయకులు ఖండించాలి. అప్పుడే నిజంగా నిజాయితీగా రాజకీయాలు చేసేవాళ్లకు ఏమన్నా అయితే ప్రజలు తిరగబడతారు అనే ఒక భయం ఉంటుంది.. లేదు రాజకీయాలు రాజకీయాలే ఎవరిమీదైనా దాడులు చేస్తాం మంచి మానవత్వం మాకు ఉండదు అంటే దానికి కూడా సిద్దమే.. దాడికి ప్రతిదాడి ఉంటది.. మంచితనం ,చాతకానితనం అనుకోకూడదు.. ఉప్పల కుటుంబం కోసం జగనన్న కోసం ఎంతవరకైనా నిలబడతాం.. పెడన నియోజకవర్గంలో ఉప్పాల రాము కుటుంబం కోసం ముందే ఉంటామని తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ బీసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మా శ్రీనివాసరావు కృష్ణాజిల్లా పెడన.

## 23న మండల సర్వసభ్య సమావేశం..

**ఎంపీడీవో అప్పాజీ....**



**సీతారాంపురం పెన్ పవర్ జూలై 21**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 23న ఉదయం 10:30 గంటలకు సర్వసభ్య సమావేశం జరుగునట్లు ఇన్చార్జి ఎంపీడీవో అప్పాజీ తెలిపారు. ఈ కార్యక్రమం ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి అధ్యక్షతన జరుగుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మండల అధికారులు మరియు ప్రజాప్రతినిధులు అందరు హాజరుకావాలని కోరారు.

## శ్రీవారి సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిలరి



**తిరుమల, పెన్ పవర్ జూలై 21**

ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిలరి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఐఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో జస్టిస్ రవినాథ్, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వేర్వేరుగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 'ఆపరేషన్ సిందూర్' పై చర్చ విషయంలో హస్తిన నుంచి కీలక అప్ డేట్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్, భారత్ – పాక్ కాల్పుల విరమణ, దీనిపై ట్రంప్ చేస్తోన్న వ్యాఖ్యలు, ఈ యుద్ధంలో భారత్ కు ఏమైనా నష్టం జరిగిందా, మొదలైన విషయాలపై పార్లమెంటులో చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టిన సంగతి తెలిసిందే. దీనిపై పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరచాలనే డిమాండ్ చేశాయి. ఈ సమయంలో హస్తిన నుంచి కీలక అప్ డేట్ వచ్చింది.అవును... ఈ నెల 21 (సోమవారం) నుండి ప్రారంభమయ్యే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ సహా పలు కీలక అంశాలపై చర్చలు జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్రం ఏ అంశం నుండి దూరంగా ఉండదని, సభను సజావుగా నడపడానికి కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ రోజు కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఉభయ సభల్లోని నేతలతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సమావేశమయ్యారు. ఈ భేటీకి కేంద్ర మంత్రి, రాజ్యసభాపక్షనేత జేపీ నడ్డా అధ్యక్షత వహించారు. ఇక్కడ.. పహల్గాం ఉగ్రదాడి, ట్రంప్ కాల్పుల విరమణ వాదనలు, బిహార్ లో ఓటర్ల జాబితా వంటి అంశాలను ప్రతిపక్షాలు లేవనెత్తాయి.ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కిరణ్ రిజిజు.. పార్లమెంటు నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా సమావేశాల్లో అన్ని అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ప్రతిపక్షాల లేవనెత్తే అంశాలపై తగిన విధంగా స్పందిస్తామని అన్నారు. అయితే... సమావేశాలు సజావుగా సాగడంలో ప్రభుత్వం, ప్రతిపక్షాల సమన్వయం అవసరమని పేర్కొన్నారు.ఇదే సమయంలో... ఈ వర్షాకాల సమావేశాల్లో 17 బిల్లులను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చర్చల సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తుందని అన్నారు. ఈ అఖిలపక్ష సమావేశంలో 51 రాజకీయ పార్టీలు పాల్గొన్నాయి, 54 మంది సభ్యులు హాజరయ్యారు. దీంతో... ఈ సమావేశాన్ని నిర్మాణాత్మకంగా అభివర్ణించారు రిజుజు.అదేవిధంగా... జస్టిస్ యశ్వంత్ వర్మ అంశంపైనా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. ఈ సందర్భంగా యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ 100 మందికి పైగా ఎంపీలు సంతకం చేశారని, దీనిని ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ప్రభుత్వం ముందుకు తీసుకురావాలని యోచిస్తోందని తెలిపారు.

# ఇండియాలో గుజరాతీ బిలియనీర్లదే ఆధిపత్యం



**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశ బిలియనీర్లలో గుజరాతీ వ్యాపారవేత్తల ఆధిపత్యం చర్చనీయాంశంగా మారింది. దేశ జనాభాలో కేవలం 5% మాత్రమే ఉన్న గుజరాతీలు, భారత బిలియనీర్లలో సగానికి పైగా వాటాను కలిగి ఉండటం ఆశ్చర్యం కలిగించే విషయం. ఇది గుజరాతీ సమాజం యొక్క ఆర్థిక దృక్పథం, వారి తిరుగులేని పారిశ్రామిక శక్తికి నిదర్శనం. ధీరూభాయ్ అంబానీ వంటి దిగ్గజాల నుండి గౌతమ్ అదానీ వంటి అంతర్జాతీయ సంస్థల అధినేతల వరకు, గుజరాతీ వ్యాపారవేత్తలు భారత ఆర్థిక రంగాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు.

**వ్యాపార సంస్కృతి: గుజరాతీ జీవన విధానంలో అంతర్భాగం**

గుజరాత్ ఎప్పటినుంచో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. ఇక్కడి స్థానిక వ్యాపార సంప్రదాయాలు, కుటుంబ వ్యాపారాలపై గల లోతైన అవగాహన, వాటిని వృద్ధి చేయడంలో చూపిన దక్షత గుజరాతీలను ధైర్యవంతులైన, నష్టాలను భరించగల పారిశ్రామికవేత్తలుగా మార్చింది. వారి రక్తంలోనే వ్యాపారం జీర్ణించుకుపోయిందంటే అతిశయోక్తి కాదు. చిన్నప్పటి నుండే వ్యాపార మెళకువలను నేర్చుకోవడం, కాలానుగుణంగా మార్పులకు అనుగుణంగా తమ వ్యూహాలను మార్చుకోవడం వారి విజయానికి ప్రధాన కారణాలు.

**అంతర్జాతీయంగా విస్తరించిన వ్యాపార సామర్థ్యం**

గుజరాతీల వ్యాపార సామర్థ్యం దేశీయ మార్కెట్లకే పరిమితం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా వలస వెళ్ళిన భారతీయులతో పాటు, గుజరాతీ వ్యాపార సంస్థలు అమెరికా, యూరప్, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం వంటి ప్రాంతాల్లో తమదైన ముద్ర వేశాయి. వజ్రాల వ్యాపారం నుండి జౌళి పరిశ్రమ వరకు, ఫార్మా రంగం నుండి మౌలిక సదుపాయాల వరకు, గుజరాతీలు తమ వ్యాపార విస్తరణను ప్రపంచవ్యాప్తంగా కొనసాగించారు. ఇది వారి దూరదృష్టికి, ప్రపంచ మార్కెట్లను అందిపుచ్చుకునే నైపుణ్యానికి నిదర్శనం.

**రాజకీయ అనుసంధానం: వృద్ధికి అదనపు బలం**

గుజరాత్‌కు చెందిన ప్రముఖ నేత, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాపార వర్గాలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తున్న వ్యక్తిగా ప్రసిద్ధి చెందారు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఈ అనుబంధాలు కొనసాగుతున్నాయి. ప్రధాని అయిన తర్వాత అవి మరింత బలోపేతం అయ్యాయి. ఈ సంబంధాలు గుజరాతీ పారిశ్రామికవేత్తలకు కేంద్ర రాజకీయ వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశాన్ని కల్పించాయి. వ్యాపార అనుకూల విధానాలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం గుజరాతీ పారిశ్రామికవేత్తల విస్తరణను మరింత వేగవంతం చేశాయి.

**గుజరాతీ విజయ రహస్యం: బహుముఖీన ప్రజ్ఞ**

గుజరాతీల విజయాన్ని ఒకే కారకానికి ఆపాదించడం సరైంది కాదు. వారి లోతైన వ్యాపార విజ్ఞానం, కుటుంబ అనుసంధానం, రాజకీయ పరిచయాలు, అంతర్జాతీయ దృష్టికోణం – ఇవన్నీ కలిసి ఒక బలమైన పునాదిని ఏర్పరచాయి. వారిలోని పట్టుదల, రిస్క్‌లను స్వీకరించే తత్వం, కష్టపడే స్వభావం, నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకునే సత్తా వారిని విజయ శిఖరాలకు చేర్చాయి.

ఈ ఆధిక్యం దేశానికి ఒక ఆదర్శంగా మారుతోంది. వాణిజ్యపరంగా ఎదగాలనుకునే యువతకు గుజరాతీ వ్యాపారవేత్తలు మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. భారత బిలియనీర్లలో గుజరాతీల ప్రాధాన్యత కేవలం గణాంకం మాత్రమే కాదు. అది శ్రమ, సాహసం, వ్యూహాత్మక ఆలోచనల ఫలితం. భారత ఆర్థిక రంగాన్ని మలుస్తున్న ఈ సామాజిక వర్గం ప్రభావం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.

# జ్యోతిష్యం : జులై 21న మూడు యోగాలు.. శివకేశవులను పూజించాలి.. ఐశ్వర్యంవృద్ధి..కష్టాల నుంచి విముక్తి

**హైదరాబాద్ పెన్ పవర్:** జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఆషాఢ మాసం కామిక ఏకాదశి సోమవారం రోజున( జులై 21 ) వృద్ధి యోగం...సర్వార్థ సిద్ధి యోగం.... అమృతసిద్ధి యోగం.. అనే మూడు యోగాలు కలిసి ఏర్పడనున్నాయి. అందుకే ఆ రోజు ( జులై 21) అసాధారణమైనది శక్తివంతమైనది పవిత్రమైనదని పండితులు చెబుతున్నారు. ఆ రోజు ఏ దేవుడిని పూజించాలి.. ఈ యోగాలలో పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం...





జ్యోతిషశాస్త్రం ప్రకారం విశ్వావశునామ సంవత్సరం జులై 21 సోమవారం చాలా ప్రత్యేకమైన రోజు. ఆరోజు తిథి ఆషాఢమాసం కృష్ణపక్షం ఏకాదశి . పురాణాల ప్రకారం కామికా ఏకాదశి చాలా ప్రత్యేకంగా ఉండనుంది. ఇంకా జులై 21వ తేదీన మూడు శుభప్రదమైన, అరుదైన యోగాలు ఏర్పడుతున్నాయి. కామిక ఏకాదశి సోమవారం నాడు మూడు అరుదైన యోగాలు ఏర్పడినప్పుడు పరమేశ్వరుడిని పూజించాలని పండితులు చెబుతున్నారు.

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ ఏడాది ( 2025) కామిక ఏకాదశి సోమవారం రోజు వృద్ధి యోగంతో పాటు అమృత సిద్ధి యోగం, సర్వార్థ సిద్ధి యోగం మూడూ ఉన్నాయి. ఆరోజున పరమేశ్వరుడిని పూజిస్తే ఆర్థిక శ్రేయస్సు, ఐశర్య వృద్ధి కలుగుతుందని పండితులు చెబుతున్నారు.

జ్యోతిష్య నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం వృద్ధి యోగం శుభ కార్యాలకు చాలా అనుకూలంగా ఉంటుందట. ఈ యోగంలో చేసే పనులకు ఎలాంటి ఆటంకం ఉండదని పురాణాల ద్వారా తెలుస్తుంది.

సర్వార్థ సిద్ధి యోగంలో పరమేశ్వరుడిని కోరిన కోరికలు నెరవేరడానికి, పనిలో విజయం చేకూరడానికి శుభ యోగంగా భావిస్తారు. ఈ సమయంలో ప్రారంభించిన ఏ శుభ కార్యానికైనా అడ్డంకులు ఉండవు. విజయనానికి మార్గం సుగమమవుతుంది.

అమృత సిద్ధి యోగం.. అత్యంత పవిత్రమైనది... శక్తివంతమైనది. ఈ యోగంలో ఉన్నప్పుడు చేసే పనులు శుభ ఫలితాలను ఇస్తుంది. ఈ సమయంలో చేసే పూజలు వ్యక్తికి దీర్ఘాయువు, ఆరోగ్యం, శ్రేయస్సు కలుగజేస్తాయని నమ్మకం.

ఇక ఈ ఏడాది ( 2025) ఆషాడ మాసం కామిక ఏకాదశి సోమవారం రోజున వృద్ధి యోగం, అమృత సిద్ధి యోగం, సర్వార్థ సిద్ధి యోగం 3 యోగాలు కలిసి ఏర్పడటం వలన ఈరోజు చాలా శక్తివంతమైనదిగా, పవిత్రమైనదిగా భావిస్తారు. పూజలు, దోష పరిహారాలు చేస్తారు. ఈరోజు దోష పరిహారాలు పాటించడం వల్ల రెట్టింపు ఫలితాలు ఉంటాయని నమ్ముతారు.

**శివుడిని ఎలా పూజించాలి..**

బ్రహ్మముహూర్తంలో నిద్రలేచి కాలకృత్యాల అనంతరం.. పరమేశ్వరునికి అభిషేకం చేయాలి.

బిల్వ పత్రం, ఉమ్మెత్త, జమ్మి పత్రాలను వంటివి సమర్పించడం మంచిది.

ఓం నమః శివాయ అనే మంత్రాన్ని వీలైనన్ని ఎక్కువ సార్లు జపం చేయాలి.

శివ చాలీసా, రుద్రాష్టకం, మహామృత్యుంజయ మంత్రం పఠించడం విశేషమైన ఫలితాలను ఇస్తుంది.

దానధర్మాలు చేయడం వల్ల గ్రహ దోషాలు, ప్రతికూలతలు తొలగిపోతాయని చెబుతారు.

ఇక ఆ రోజు ఏకాదశి కాబట్టి లక్ష్మీనారాయణులను కూడా పూజించాలి

కామికా ఏకాదశి రోజున సూర్యోదయం కంటే ముందు నిద్ర లేచి తలస్నానం చేయాలి.

ఉతికిన బట్టలు వేసుకుని, ఇంట్లో పూజా గదిని శుభ్రమైన నీటితో శుభ్రం చేయాలి.

ఒక ఎర్రని వస్త్రంపై బియ్యంపై విష్ణుమూర్తి ఫోటో లేదా విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి.

శ్రీహరికి పువ్వులు, తులసిదళాలను సమర్పించాలి.

పంచామృతం... గంగాజలంతో స్వామివారికి అభిషేకం చేయాలి.

స్వామికి పసుపు, చందనం, పసుపు రంగు పువ్వులు సమర్పించాలి.

ఆవు నెయ్యితో దీపారాధన చేసి, కామికా ఏకాదశి వ్రతం కథ, మంత్రాలను చదవాలి.

చివరగా హారతి ఇచ్చి పూజను ముగించాలి.

ఈరోజంతా ఉపవాసం ఉండాలి. మరుసటిరోజు ఉపవాసాన్ని విరమించాలి.

ద్వాదశి రోజు బ్రాహ్మణుడికి దక్షిణ.. స్వయంపాకం ఇవ్వాలి. ఆ తరువాతే ఉపవాస దీక్షను విరమించాలి.

కామిక ఏకాదశి రోజున శ్రీహరిని పూజించడం వల్ల పూర్వీకులు సంతోషిస్తారని, వారి అనుగ్రహం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. పూర్వీకుల ఆశీస్సులు పొందిన వ్యక్తి జీవితంలో సంపద, ఆనందం, శ్రేయస్సు కచ్చితంగా పొందుతారు. ఈ పవిత్రమైన రోజున పసుపు రంగు వస్తువులను దానం చేయడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే ఈరోజున మీ సామర్థ్యం మేరకు దానధర్మాలు చేయాలి.

# తెలంగాణలో 4 రోజులు కుండపోత వానలు.. సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షం.. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు జోరందుకున్నాయి. తొలకరి తర్వాత కొన్నాళ్లు మొహం చాటేసిన వానలు.. కాస్త ఆలస్యంగానైనా భారీగా కురుస్తున్నాయి. మొలిచిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన చెందుతున్న సమయంలో ఎట్టకేలకు వానలు కురుస్తున్నాయి. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వానలు.. మరో నాలుగు రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖ (%×వీణ%) తెలిపింది. ఈరోజు( ఆదివారం జులై 20) భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రేపు ఎల్లుండి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇవాళ పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్స్ జారీ చేశారు.ఇక హైదరాబాద్ లోతేలికపాటి నుంచి మోస్తారు వర్షాలకు ఛాన్స్ ఉందని సూచించారు.



**(సోమవారం జులై 21) ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్:**

ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, కామారెడ్డి, మెదక్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్స్ జారీ చేశారు.

**ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్:**

నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, జనగాం, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపుల కారణంగా అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు అధికారులు. చేపల వేటకు వెళ్లేవాళ్లు.. రైతులు వర్షం వచ్చేముందే ఇళ్లకు చేరడం మంచిదని సూచించారు.

# రేవంత్ సంచలనం : తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగుల జీతం కట్!

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తన విలక్షణమైన శైలితో వార్తల్లో నిలిచారు. ఈసారి ఆయన తీసుకున్న నిర్ణయం కేవలం సామాజికంగా స్ఫూర్తిదాయకంగా ఉండటమే కాకుండా ఎంతోమంది హృదయాలను హత్తుకుంది. తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించిన సీఎం, వారి జీతాల్లో కోత విధించేందుకు సంసిద్ధులయ్యారు.



**నిర్ణయం వెనుక ఉద్దేశ్యం**

"తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలు ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నా, అది క్షమించరాని తప్పు," అని రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. కుటుంబ విలువలను, సామాజిక నైతికతను పరిరక్షించడంలో ప్రభుత్వమే ముందుండి నడవాలని ఆయన బలంగా విశ్వసిస్తున్నారు. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం ఒక కీలకమైన, చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంది.

**జీతం నుంచి నేరుగా తల్లిదండ్రుల ఖాతాలోకి..**

ఈ విప్లవాత్మక నిర్ణయం ప్రకారం.. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వ ఉద్యోగుల జీతం నుంచి నిర్దిష్ట శాతాన్ని నేరుగా వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. తల్లిదండ్రుల నుండి అందిన ఫిర్యాదుల ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితేనే ఈ చర్యలు తీసుకుంటారు. ఈ విధానం చట్టబద్ధంగా అమలు చేయడానికి అవసరమైన కొత్త నిబంధనలను, విధివిధానాలను రూపొందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**వృద్ధుల హక్కులకు బలం**

ఈ చర్య సమాజంలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ దృష్టిని స్పష్టంగా తెలియజేస్తుంది. ఎన్నో కుటుంబాల్లో వృద్ధ తల్లిదండ్రులు పిల్లల నిర్లక్ష్యానికి, అనాదరణకు గురవుతున్నారు. ఇటువంటి సున్నితమైన అంశంపై ప్రభుత్వమే మొదటి అడుగు వేయడం, సమాజంలో ఒక సానుకూల మార్పు తీసుకురావడానికి సంకేతంగా మారుతోంది. ఇది వృద్ధుల హక్కులను పరిరక్షించడంలో తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతను చాటి చెబుతోంది.

**ప్రజల నుండి అద్భుత స్పందన**

సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయంపై సామాజిక మాధ్యమాల్లో ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలామంది నెటిజన్లు ఇది ఎంతో అవసరమైన, సమయోచితమైన చర్యగా అభిప్రాయపడుతున్నారు. "ఇలాంటి నిర్ణయాలే మన కుటుంబ వ్యవస్థను, సంస్కృతిని కాపాడతాయి," అని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ బోల్డ్ నిర్ణయం వృద్ధ తల్లిదండ్రులకు గొప్ప అండగా నిలుస్తుంది. ఇది తల్లిదండ్రుల పట్ల బాధ్యతను, గౌరవాన్ని నొక్కి చెబుతూ తెలంగాణను సామాజికంగా మరింత ప్రగతిపథంలో నడిపించే దిశగా సాగుతుంది. ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది.

# అక్కడ రద్దు.. మరి ఆ రెండు టోర్నీల్లోనూ భారత్ - పాక్ పోరు పరిస్థితేంటి?




**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ పట్ల బీసీసీఐ మరింత కఠిన వైఖరిని అవలంభిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం ఐసీసీ టోర్నీల్లోనే ఇరు జట్లు ఆడాయి. పహల్గాం దాడి అనంతరం పాక్‌తో ఏ వేదికపైనా ఆడేది లేదని బీసీసీఐ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. మాజీ క్రికెటర్లు కూడా దాయాదితో ఎలాంటి సంబంధాలు వద్దని గట్టిగా చెప్పారు. ఇప్పుడు వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లోనూ భారత్ – పాక్ మ్యాచ్ రద్దు అయిన సంగతి తెలిసిందే. శిఖర్ ధావన్, హర్భజన్, యువరాజ్ సింగ్.. ఇలా మాజీలు ఆ దేశంతో ఆడబోమని తెగేసి చెప్పడంతో నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రభావం కేవలం ఇదొక్క టోర్నీ మీదే కాకుండా.. భవిష్యత్తులోనూ కొనసాగే అవకాశం లేకపోలేదు.

**ముందుంది ఆసియా కప్**

ఇప్పటికే ఆసియా కప్ నిర్వహణ కోసం ఓ వైపు ఏసీసీ మీటింగ్ పెట్టాలని చూస్తోంది. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా దీనికి వేదిక. అయితే, ఈ సమావేశానికి మేం వచ్చేది లేదని.. వేదిక మార్చాలని ఇప్పటికే బీసీసీఐ స్పష్టం చేసింది. ఏసీసీ అధ్యక్షుడు మోసిన్ నక్వీ పాక్ మంత్రిగానూ ఉన్నారు. వేదిక మార్పుపై ఆయన సానుకూలంగా లేరు. దీంతో ఆసియా కప్ నిర్వహణ కూడా కష్టమేనని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. దాయాదితో ఏ దశలోనూ ఆడే అవకాశం లేదని చెబుతున్న క్రమంలో ఆసియా కప్ నుంచి భారత్ వైదొలగడం లేదా పాక్‌ను తప్పించే అవకాశాలు ఉన్నాయి. టీమ్‌ఇండియా లేకుండా టోర్నీ నిర్వహణకు మిగతా బోర్డులు ముందుకు రావు. ఆర్థికంగానూ నష్టాలు ఉంటాయని వాటి భయం.

ఐసీసీ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్‌లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. గత ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలోనూ పాకిస్థాన్‌కు భారత్ వెళ్లని సంగతి తెలిసిందే. అప్పుడు దుబాయ్‌లోనే టీమ్‌ఇండియా మ్యాచ్‌లను ఆడింది. ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తేనే పాల్గొంటామని బీసీసీఐ స్పష్టం చేసింది.

**వచ్చే ఏడాది పొట్టి కప్..**

కేవలం ఆసియాకప్ మాత్రమే కాకుండా.. మరో భారీ టోర్నీ ముందుంది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్ జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా టీమ్‌ఇండియా బరిలోకి దిగనుంది. 20 జట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలో భారత్ – పాక్ మ్యాచ్ హైలైట్ అనడంలో సందేహం లేదు.

మరోవైపు కేంద్ర క్రీడల మంత్రి మాత్రం 'అంతర్జాతీయ వేదికలపై పాక్‌తో భారత్ ఆడటంలో తమకు ఎలాంటి సమస్య లేదు' అని వ్యాఖ్యానించడం గమనార్హం. హాకీ ఆసియా కప్, జూనియర్ వరల్డ్ కప్ కోసం పాక్ క్రీడాకారులకు వీసా మంజూరు చేయడంపై సానుకూలంగా స్పందిస్తామని చెప్పారు. మరి అప్పటికైనా ఇరుదేశాల మధ్య పరిస్థితులు సద్దుమణిగితేనే ప్రపంచ కప్ మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది. లేకపోతే ఆ మెగా టోర్నీలోనూ భారత్ – పాక్ మ్యాచ్ లేనట్లే.

# భారత్‌కు బిగ్ షాక్.. నాలుగో టెస్ట్‌కు స్టార్ బౌలర్ ఆకాష్ దీప్ దూరం..!




**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రిటన్: ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్?లో 1–2 తేడాతో వెనకబడి ఉన్న టీమిండియాను గాయాలు వెంటాడుతున్నాయి. సిరీస్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన నాలుగో టెస్ట్‌కు ముందు ఆటగాళ్లు వరుసగా గాయపడటం జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే నెట్ ప్రాక్టీసులో గాయపడి బౌలర్ అర్షదీప్ సింగ్ జట్టుకు దూరమయ్యాడు. అతని స్థానంలో అన్షుల్ కాంబోజ్?ను బ్యాకప్ ప్లేయర్?గా టీములోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగానే.. మరో స్టార్ బౌలర్ ఆకాష్ దీప్ గాయపడ్డట్లు తెలుస్తోంది. ఆకాష్ దీప్ గజ్జల్లో నొప్పితో బాధపడుతున్నట్లు జాతీయ వార్త సంస్థ పీటీఐ నివేదించింది. నాలుగో టెస్టుకు మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఆ లోపు ఆకాష్ దీప్ కోలుకోకపోతే అతడు నాలుగో టెస్టుకు దూరమయ్యే అవకాశం ఉందని పేర్కొంది. బుమ్రా స్థానంలో ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో బరిలోకి దిగిన ఆకాష్ దీప్ దుమ్మురేపాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఏకంగా పది వికెట్లు తీసి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో మాత్రం అంచనాల మేర రాణించలేదు. రెండు ఇన్సింగ్స్‌లో కేవలం ఒక వికెట్ మాత్రమే పడగొట్టి నిరాశపర్చాడు. గిల్ సేనకు డూ ఆర్ డై లాంటి నాలుగో టెస్టుకు ముందు ఆకాష్ దీప్ గాయపడటం జట్టు బౌలింగ్ కూర్పు ఇబ్బందిగా మారింది. కాగా, ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్?లో భారత్ 1–2 తేడాతో వెనుకబడి ఉంది. తొలి టెస్టులో అతిథ్య ఇంగ్లాండ్ గెలవగా.. రెండో టెస్టులో టీమిండియా విజయం సాధించి తొలి ఓటమికి రివేంజ్ తీర్చుకుంది. లార్డ్స్?లో జరిగిన మూడో టెస్టులో విజయంతో కంబ్యాక్ ఇచ్చిన ఇంగ్లాండ్ 1–2 తేడాతో సిరీస్?లో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 2025, జులై 23న మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో నాల్గో టెస్ట్ జరగనుంది. ఈ మ్యాచులో ఎలాగైనా గెలిచి సిరీస్ సమం చేయాలని భారత్.. మాంచెస్టర్?లో విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని ఇంగ్లాండ్ ఉవ్విళ్లురుతున్నాయి.

# మాంచెస్టర్‌లో నాలుగో టెస్టు.. భారీ రికార్డులపై కన్నేసిన పంత్, శుభ్‌మన్ గిల్




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత వికెట్‌కీపర్ రిషభ్ పంత్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అదరగొడుతున్నాడు. ఇప్పటివరకు అతడు మూడు మ్యాచ్‌ల్లో 425 పరుగులు చేశాడు. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ పంత్ రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు. జులై 23 నుంచి మాంచెస్టర్‌లో ప్రారంభం కానున్న నాలుగో టెస్టులో వీరేంద్ర సెహ్వాగ్ (%ఎఱతీవఅసవతీ ూవష్ట్రఞఝుస్త్ర%) నెలకొల్పిన భారీ రికార్డును పంత్ బ్రేక్ చేసే అవకాశముంది. ఈ యువ వికెట్‌కీపర్ బ్యాటర్ మరో 3 సిక్సర్లు బాదితే సెహ్వాగ్‌ను అధిగమించి టెస్టుల్లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన భారత బ్యాటర్‌గా నిలుస్తాడు. ప్రస్తుతం ఈ జాబితాలో సెహ్వాగ్ (90 సిక్స్‌లు, 178 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో కొనసాగుతుండగా రిషభ్ పంత్ (88 సిక్స్‌లు, 81 ఇన్నింగ్స్‌ల్లో), రోహిత్ శర్మ (88 సిక్స్‌లు, 116 ఇన్నింగ్స్‌లు) సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నారు. పంత్ ఫామ్‌ను చూస్తుంటే మాంచెస్టర్ టెస్టులోనే ఈ రికార్డును బ్రేక్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

**గిల్ మరో 25 పరుగులు చేస్తే**

భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా ఓ రికార్డుకు అతి చేరువలో ఉన్నాడు. అతను మరో 25 పరుగులు చేస్తే ఇంగ్లాండ్ గడ్డపై ఒక ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ చేసిన ఆసియా బ్యాటర్‌గా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈ ఘనత పాకిస్థాన్ క్రికెటర్ మహ్మద్ యూసుఫ్ పేరిట ఉంది. అతను 2006లో ఇంగ్లాండ్‌తో నాలుగు టెస్టుల్లో 631 పరుగులు చేశాడు. టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇప్పటివరకు ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లోనే 607 రన్స్ రాబట్టాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో గిల్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) బాదిన సంగతి తెలిసిందే.

**ఇంగ్లాండ్‌లో టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ చేసిన ఆసియా బ్యాటర్లు**

మహ్మద్ యూసుఫ్ (పాకిస్థాన్) – 4 మ్యాచ్‌ల్లో 631 పరుగులు (2006)
శుభ్‌మన్ గిల్ (భారత్) – 3 మ్యాచ్‌ల్లో 602 పరుగులు (2025లి)
రాహుల్ ద్రవిడ్ (భారత్) – 4 మ్యాచ్‌ల్లో 602 పరుగులు (2002)
విరాట్ కోహ్లీ (భారత్) – 5 మ్యాచ్‌ల్లో 593 పరుగులు (2018)
సునీల్ గావస్కర్ (భారత్) – 5 మ్యాచ్‌ల్లో 488 పరుగులు (1992)




ది పీకాక్ మ్యాగజైన్ కోసం పింక్ లెహెంగాలో రాయల్టీని ప్రదర్శించిన శ్రద్ధా కపూర్

# హీరోయిన్స్ నందు జాన్వీ కపూర్ వేరయ్యా...!



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూనే ఉంది. గత ఆరు.. ఏడు ఏళ్లుగా జాన్వీ కపూర్ సినిమాలు చేస్తూనే ఉంది. కానీ ఇప్పటి వరకు అక్కడ హిట్ పడలేదు. నటిగా మంచి మార్కులు దక్కించుకుంటుంది, అందంతో కవ్విస్తుంది, ఆకర్షిస్తుంది. దాంతో జాన్వీ కపూర్‌కి వరుస ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఈమె హిందీ ప్రేక్షకుల ముందుకు హోమ్‌బౌండ్ సినిమాతో వెళ్లింది. ఆ సినిమా సైతం జాన్వీ కపూర్‌కి మళ్లీ నిరాశను మిగిల్చింది. బాలీవుడ్‌లో ఈమె చేసిన సినిమాలన్నీ వరుసగా ఫ్లాప్‌లు అవుతున్నా పారితోషికం విషయంలో తగ్గడం లేదు. పై పెచ్చు సినిమా సినిమాకు పారితోషికం పెంచుతూ వస్తుందట.ప్రస్తుతం హిందీలో రెండు సినిమాలు, తెలుగులో ఒక సినిమాను చేస్తున్న జాన్వీ కపూర్ పారితోషికం గురించి షాకింగ్ వార్తలు ప్రచారం జరుగుతున్నాయి. హిందీ సినిమాలకు నామమాత్రంగా వసూళ్లు చేస్తున్న జాన్వీ కపూర్ టాలీవుడ్ సినిమాలకు మాత్రం షాకింగ్ రేంజ్‌లో డిమాండ్ చేస్తుందట. దేవర సినిమాకు అప్పట్లో రూ.4.5 కోట్ల నుంచి రూ.5 కోట్ల మధ్య పారితోషికం తీసుకుందనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు రామ్ చరణ్‌తో బుచ్చిబాబు దర్శకత్వంలో చేస్తున్న సినిమాలో నటిస్తున్నందుకు అంతకు మించి పారితోషికం అందుకుందట. దేవర సినిమా విడుదలకు ముందే ఆ సినిమా కమిట్ అయింది కాబట్టి సరే పారితోషికం ఎక్కువ డిమాండ్ చేసిందని అనుకోవచ్చు.ఎన్టీఆర్ దేవర సినిమా భారీ ఓపెనింగ్స్ అయితే రాబట్టింది కానీ, సూపర్ హిట్ సినిమాల జాబితాలో నిలువలేదు అనేది వాస్తవం. అంతే కాకుండా ఆ సినిమాలో జాన్వీ కపూర్ పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత లేదు. ఆమె చేసిన చాలా హిందీ సినిమాలతో పోల్చితే దేవర సినిమాలో చేసిన పాత్ర పరిధి చాలా తక్కువగా ఉంది. అయినా కూడా ఆ స్థాయి పారితోషికం ఎలా అందుకుందని చాలా మంది బాలీవుడ్ వర్గాల వారు ముక్కున వేలేసుకున్నారట. జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో చేస్తున్న సినిమాలకు తీసుకుంటున్న పారితోషికం ఆమె గత చిత్రాల ఫలితాలతో పోల్చితే చాలా ఎక్కువే అని చెప్పాలి. ఇక ఆమె తెలుగు సినిమాలకు తీసుకుంటున్న పారితోషికం మరీ ఎక్కువ అనే టాక్ వినిపిస్తుంది.జాన్వీ కపూర్ ప్రస్తుతం చేస్తున్న రామ్ చరణ్, బుచ్చిబాబు సినిమా పారితోషికంను మించి మరో తెలుగు సినిమాకు డిమాండ్ చేసిందట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఆ సినిమాలో నటించేందుకు గాను ఏకంగా రూ.6.5 కోట్ల నుంచి రూ.7 కోట్ల మధ్య పారితోషికంను ఆమె డిమాండ్ చేసిందట. దాంతో నిర్మాతలు, మేకర్స్ అవసరమా అనే ఆలోచనలో ఉన్నారు. మంచి సినిమాలు చేయాలి, మంచి పాత్రలు చేయాలి, హిట్ కొట్టాలి అని కాకుండా జాన్వీ కపూర్ సినిమా సినిమాకు పారితోషికం పెంచుకుంటూ పోవాలి అనే ఆలోచన మంచిది కాదని, అది కెరీర్‌ను నాశనం చేస్తుందని సినీ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. తెలుగులోనూ హిందీ సినిమాలకు తీసుకుంటున్నట్లుగా పారితోషికం తీసుకోవడం ఉత్తమం అని చాలా మంది సూచిస్తున్నారు. జాన్వీ మాత్రం తెలుగు, తమిళ సినిమాలు అనగానే పారితోషికంను ఆకాశమే హద్దు అన్నట్లుగా పెంచి చెబుతోంది.



వాణి భోజనం సహజ కాంతిలో మృదువైన తెల్లటి చీరలో మెరుస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com